

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 01 అక్టోబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 228


## విశాఖపై ప్రేమంటే అడ్డంగా దోచుకోవడమా?

# ఎవడబ్బ సొమ్ము జగన్‌రెడ్డీ?



- 40నెలల్లో విశాఖలో దోచింది రూ.40వేలకోట్లు
- సామంత రాజులతో దోపిడీ పర్వం
- విశాఖ అభివృద్ధిపై అర్థరూపాయైనా ఖర్చుచేశారా?
- మిస్టర్ సిఎం... ఇంకా ఎంతకాలం ఈ జగన్నాటకం?

**విశాఖలో జే-గ్యాంగ్ 40 నెలల్లో దోచుకున్న భూ దోపిడీ వివరాలు**

| క్ర.సం. | దోచుకున్న భూములు | రూ.కోట్లలో |
|---|---|---|
| 1. | విశాఖ సిటీలో ల్యాండ్‌పూలింగ్ | 15.000 |
| 2. | విశాఖపంచగ్రామ 2వేల ఎకరాల 22ఎ భూముల రెగ్యులరైజేషన్ ద్వారా | 6.000 |
| 3. | దసపల్లా భూములు బిల్డర్లతో ఒప్పందం ద్వారా | 3.000 |
| 4. | ఋషికొండను గుండుకొట్టించడం ద్వారా | 3.000 |
| 5. | ప్రభుత్వ భూముల తాకట్టుతో | 3.000 |
| 6. | గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటా అమ్మకం ద్వారా | 2.500 |
| 7. | పంచగ్రామాల భూముల క్రమబద్ధీకరణ పేరుతో | 2.500 |
| 8. | ఎన్ సిసి ల్యాండ్స్ కారుచౌకగా కొట్టేయడం ద్వారా | 1.500 |
| 9. | భోగాపురం - హైవేకి రహదారిపొడవున భూముల ఆక్రమణ | 1.500 |
| 10. | [illegible] | 600 |
| 11. | [illegible] | 450 |
| 12. | భోగాపురం ల్యాండ్స్ | 400 |
| 13. | హయగ్రీవ భూముల కేటాయింపుతో | 400 |
| 14. | ప్రేమ సమాజం భూములు | 200 |
| | దోచుకున్న మొత్తం భూముల విలువ | 40,050 |

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - విశాఖపట్నం) తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్ల ప్రజాధనాన్ని దోచేసి 16నెలల చిప్పకూడుతిన్న జగన్ రెడ్డి... విశాఖ రాజధాని పేరుతో గత కొంతకాలంగా కురిపిస్తున్న అవ్యాజ్యమైన ప్రేమ వెనుక అంతులేని దోపిడీ కథ ఉంది. తన సామంతరాజులుగా వేణుంబాకం విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డిలను నియమించుకున్న జగన్మోహన్‌రెడ్డి గత 40నెలలుగా విశాఖలో దోచుకున్న సొమ్ము అక్షరాలా రూ. 40వేలకోట్లు

4

**తిరుమలలో నేడు**

**శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**



మోహినీ అవతారం

**ఇంద్రకీలాద్రిపై నేడు**

**శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు**



శ్రీ మహాలక్ష్మీ దేవి

విశాఖకు మేలు చేయదలుచుకుంటే

## 'ఉక్కు'ను ప్రైవేటీకరించవేమీ?

విజయనగరం పార్లమెంటు అధ్యక్షుడు నాగార్జున



6

# మహాపురుషుడి మైలురాళ్లు



## తెలుగు విశ్వవిద్యాలయం

తెలుగు భాషాభివృద్ధి కోసం
1985 డిసెంబర్ 2 న
మొట్టమొదటి
తెలుగు విశ్వవిద్యాలయాన్ని
స్థాపించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### ఆన్‌లైన్ కౌన్సిలింగ్-పారదర్శకత

ఇంజనీరింగ్ సీట్ల సంఖ్యను
10,455 నుంచి 62,750కి పెంచి
వాటి భర్తీకి ఆన్‌లైన్ విధానం
ప్రవేశపెట్టారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




ఇరుగు పొరుగును
మరవకుండానే మనవారికింత
మేలు చేయడం మన ధర్మం.
తెలుగుగంగ
మన మానవతా దృక్పథానికి
ప్రతిబింబం.
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : నామినేటెడ్ పనులు, పదవుల్లో
50% బీసీలకే
104
98% హామీల అమలు అంటే ఇదేనా?
వెనుకబడిన వర్గాల సర్వతోముఖాభివృద్ధి సాధనే లక్ష్యంగా
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
పదవులు,
పనులన్నీ ఒక
సామాజిక వర్గానికే
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

## విశాఖపై ప్రేమంటే అడ్డంగా దోచుకోవడమా?

# ఎవడబ్బ సొమ్ము జగన్‌రెడ్డీ?

- 40నెలల్లో విశాఖలో దోచింది రూ.40వేలకోట్లు
- విశాఖ అభివృద్ధిపై అర్థరూపాయైనా ఖర్చుచేశారా?
- మిస్టర్ సిఎం... ఇంకా ఎంతకాలం ఈ జగన్నాటకం?

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి- విశాఖపట్నం)*

తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్ల ప్రజాధనాన్ని దోచేసి 16నెలల చిప్పకూడుతిన్న జగన్‌రెడ్డి... విశాఖ రాజధాని పేరుతో గత కొంతకాలంగా కురిపిస్తున్న అవ్యాజ్యమైన ప్రేమ వెనుక అంతులేని దోపిడీ కథ ఉంది. తమ సామంతరాజులుగా వేణుంబాకం విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డిలను నియమించుకున్న జగన్మోహన్‌రెడ్డి గత 40నెలలుగా విశాఖలో దోచుకున్న సొమ్ము అక్షరాలా రూ.40వేలకోట్లు. రాబోయే రోజుల్లో ఈ దోపిడీని మరింత ఉద్ధృతం చేయడం ద్వారా మరో 60వేల కోట్లు కొట్టేసేందుకు ప్లాన్ చేసిన జగన్ రెడ్డి ఎ2 ఒక్కడే అందుకు సరిపోడనే ఉద్దేశంతో తాజాగా తన బాబాయ్ వైవి సుబ్బారెడ్డిని కూడా ఉత్తరాంధ్రను గుండుకొట్టించే ఆపరేషన్ కోసం నియమించారు. వైసిపిలోని కొందరు ప్రజాప్రతినిధులకు ఈ దోపిడీపర్వం తెలిసినా తర్వాత జరిగే పరిణామాలకు భయపడి నోరెత్తకుండా ఉండిపోగా, మరికొందరు జె-గ్యాంగ్ దోపిడీకి తమవంతు సహకారం అందిస్తూ పుట్టినగడ్డకు తీరని ద్రోహం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజధాని పేరుతో నాటకమాడుతున్న జగన్‌కు నిజంగా విశాఖపై ప్రేమే ఉంటే 40నెలల్లో 4ఇటుకలు కూడా ఎందుకు పెట్టలేకపోయారు? విశాఖలో ఏదేని అభివృద్ధి పని కోసం కనీసం పట్టుమని పదికోట్లు ఖర్చుపెట్టిన దాఖలాలు ఉన్నాయా? విజ్ఞులు చైతన్యవంతులైన విశాఖ వాసులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. విశాఖపై జగన్ అండ్ కో చూపిస్తున్న అవ్యాజ్యమైన ప్రేమ వెనుక ఉన్న వేలకోట్ల దోపిడీ పర్వాన్ని మీ ముందుకు తెస్తోంది చైతన్యరథం.

### అడుగడుగునా దోపిడీ పర్వమే!

రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రను ఎ2 విజయసాయిరెడ్డికి అప్పగించేశారు. వైఎస్‌హయాంలో జగన్‌రెడ్డి దోపిడీకి సహకరించిన, దొంగలెక్కలు రాయడంలో దిట్ట అయిన ఎ2కి విశాఖలో ఎంత దోచుకోవాలో టార్గెట్ ఇచ్చి పంపించారు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. విశాఖ ఏజన్సీలో లాటరైట్ పేరుతో బాక్సయిట్‌తవ్వకాల ద్వారా రూ.15వేల కోట్ల దోపిడీకి వ్యూహం రూపొందించి ఇప్పటికే జె-గ్యాంగ్ పని ప్రారంభించింది.

### బాక్సయిట్ పేరుతో రూ.15వేల కోట్లు

విశాఖ మన్యంలోని భమిడిక లొద్దిలో 121 హెక్టార్లలో జార్త లక్ష్మణరావు అనే బినామీకి వైసిపి ప్రభుత్వం లాటరైట్ గనులను కేటాయించింది. భమిడి కలొద్ది క్వారీలో లాటరైట్ పేరుతో తవ్వుతున్న బాక్సయిట్‌ను ప్రతిరోజూ భారతి సిమెంట్స్ పేరుతో ఉన్న



వందలాది లారీల్లో తూర్పుగోదావరి రౌతుల పూడి మీదుగా కడపజిల్లాకు తరలిస్తున్నారు. ముఖ్యమంత్రి బాబాయ్ వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి, ఆయన భాగస్వామి లవకుమార్‌రెడ్డి పర్యవేక్షణలో అటవీచట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ బాక్సయిట్ దోపిడీ కొనసాగుతోంది.

### 22ఎ భూముల క్రమబద్ధీకరణ పేరుతో 6వేల కోట్లు!

విశాఖపరిసరాల్లో ఎ2 విజయసాయిరెడ్డి నేతృత్వంలో నిషేధిత జాబితాలో22ఎలో 3వేల ఎకరాల భూములను క్రమబద్ధీకరించారు. వీటిద్వారా సుమారు 6వేల కోట్లరూపాయలకుపైగా దోచుకున్నారు. అదేవిధంగా పంచగ్రామాల పరిధిలో రెగ్యులరైజేషన్ పేరుతో 1200 ఎకరాలను బినామీ పేర్లతో కొట్టేసి 2,500 కోట్లు ఆర్జించారు. తాజాగా విశాఖ నడిబొడ్డున ఉన్న 15 ఎకరాల దసపల్లా భూములను నిబంధలను విరుద్ధంగా యజమానితో ముందుగా ఒప్పందం చేసుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయించి 3వేలకోట్లు దోచుకున్నారు.

### రుషికొండను గుండుకొట్టించి రూ.3వేలకోట్లు

నిబంధనలకు విరుద్ధంగా చారిత్రక రుషికొండను 60ఎకరాలకు పైగా గుండుకొట్టించడం ద్వారా 3వేల కోట్ల రూపాయల దోపిడీకి స్కెచ్ వేశారు. రుషికొండలో హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిబంధనలను ఉల్లంఘించి 60ఎకరాలను చదును చేశారు. అప్పటికే ఉన్న హరిత రిసార్ట్స్ కూల్చివేతతో రూ.200 కోట్లరూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. ఇక్కడ కొత్తగా నిర్మాణాలకు 200కోట్లు వెచ్చిస్తుండగా, రోడ్ల నిర్మాణం, భూమి చదును, గ్రావెల్ అమ్మకాల పేరుతో మరో రూ.200 కోట్లను జె-గ్యాంగ్ కొట్టేసింది. రుషికొండకు సమీపంలో కార్తీకవనం భూములను కొట్టేసి రాడిసన్ బ్లూ రిసార్ట్స్ నిర్మిస్తున్నారు. బేపార్కు పేరుతో 450 కోట్లరూపాయలు విలువచేసే తొమ్మిదెకరాల భూమిని కైవసం చేసుకున్నారు.

### ఎన్ సిసి భూముల ద్వారా రూ.1500కోట్లు

ఎన్ సిసి కంపెనీ పేరుతో ప్రస్తుత మంత్రి కొట్టు సత్యనారాయణ సోదరుడి బినామీ కంపెనీకి 97 ఎకరాల భూములు కట్టబెట్టడం ద్వారా రూ.1500 కోట్ల రూపాయలు స్వాహా చేశారు. భోగాపురంలో తప్పుడు పేర్లతో బినామీలకు పరిహారం అందించడం ద్వారా రూ.500 కోట్లు, భోగాపురం నుంచి విశాఖ వరకు రహదారి వెంట భూములను బలవంతంగా కొట్టేయడం ద్వారా ఎ2 విజయసాయిరెడ్డి 1500 కోట్ల రూపాయలు దోచుకున్నారు. తమ బినామీ హెటిరో డ్రగ్స్‌కు కాలుష్యనివారణ ట్యాంక్ నిర్మాణం పేరుతో 81.4 ఎకరాలను కారుచౌకగా కేటాయించి 400 కోట్ల అవినీతికి పాల్పడ్డారు. హయగ్రీవ రియల్ ఎస్టేట్ సంస్థకు 1.2 ఎకరాల కేటాయింపు ద్వారా రూ.240 కోట్ల రూపాయలు మింగేశారు.

### మిషనరీ ఆస్తుల కూడా స్వాహా!

తాము ఆరాధించే క్రీస్తు మిషనరీ ఆస్తులను సైతం జగన్‌రెడ్డి వదల్లేదు. సిబిసిఎని చర్చికి చెందిన 5.5 ఎకరాలను కాజేయడంద్వారా 600కోట్లు దోచుకున్నారు. వందలాది అంధవిద్యార్థులకు ఆశ్రయమిచ్చిన ప్రేమ సమాజం భూములను కైవసంచేసుకోవడం ద్వారా రూ.200 కోట్లరూపాయల అవినీతికి పాల్పడ్డారు.

## గంగవరం పోర్టు వాటాల అమ్మకంతో రూ.2,500 కోట్లు

లాభాలబాటలో నడిచేగంగవరం పోర్టులో 10.6 శాతం ప్రభుత్వ వాటాను కారుచౌకగా విక్రయించడం ద్వారా రూ.2,500 కోట్లరూపాయల అవినీతికి పాల్పడ్డారు. ఎ2 విజయసాయిరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో పోర్టుకు వెళ్లే రహదారికి అడ్డంగా గోడ నిర్మించి పూర్వపు యాజమాన్యంపై బెదిరింపులకు దిగారు. రూ.500 కోట్లరూపాయలకు మిగులునిధులతో పూర్తిగా లాభాల బాటలో నడుస్తున్న గంగవరం పోర్టును బలవంతంగా విక్రయించేలా చేశారు. విశాఖనగరంలో అత్యంత విలువైన ప్రభుత్వ ఆస్తులు 233.44 ఎకరాలను జగన్‌రెడ్డి ప్రభుత్వం బ్యాంకుల్లో తాకట్టు పెట్టి సుమారు 25వేల కోట్లరూపాయల అప్పు తేవడానికి ప్రణాళిక రూపొందించి, ఇప్పటికే 3వేల కోట్లరూపాయల రుణం తెచ్చింది. విశాఖ కలెక్టరేట్, గవర్నమెంట్ సర్క్యూట్ గెస్ట్ హౌస్, పాలిటెక్నిక్ కాలేజి, గవర్నమెంట్ ఐటిఐ కాలేజి, రెవిన్యూ క్వార్టర్స్, మహారాణిపేట ఎమ్మార్వో ఆఫీసు తదితర 20ప్రధాన ఆస్తులు తాకట్టు జాబితాలో ఉన్నాయి. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో వీటిపై కొన్నింటిపై తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోర్టుకు వెళ్లి స్టేతెచ్చారు. ఉత్తరాంధ్ర, విశాఖవాసుల్లో సెంటిమెంట్ రగల్చడం ద్వారా ప్రజలను పక్కదారి పట్టించి వేలకోట్లరూపాయల ఆస్తులను దోచుకోవడమే జె-గ్యాంగ్ ప్రధాన ఉద్దేశం. విశాఖను రాజధానిగా చేసే ఉద్దేశమే ఉంటే విలువైన సర్కారు ఆస్తులను అమ్మకం లేదా తాకట్టుకు జగన్‌రెడ్డి ప్రభుత్వం తెగబడుతుందా అనే విషయాన్ని విజ్ఞులైన ఉత్తరాంధ్ర ప్రజలు ఆలోచించాల్సి ఉంది.



# ఉమ్మడి గుంటూరుజిల్లా నేతలతో చంద్రబాబు సమీక్ష

**సభ్యత్వ నమోదులో వెనుకబడటంపై ఆగ్రహం**

అమరావతి: ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుక్రవారం సమీక్ష నిర్వహించారు.నేతల మధ్యసమన్వయం, కార్య క్రమాల నిర్వహణ, ఉమ్మడి జిల్లా యూనిట్‌గా ఐక్యం గాపనిచేయడంపై నేతలకు చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లా నేతలు ఇప్పటి వరకు ఎందుకు భేటీ కాలేదంటూ అధినేత అసంతృప్తి వ్యక్తంచేశారు. అమరావతి నిర్వీర్యంపై ప్రజల్లో కసి వున్నా.. నేతలు బాధ్యతగా వ్యవహరిం చడం లేదని అన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై దూకుడు పెం చాలని ఆదేశించారు. జిల్లాలో సమస్యలపై ఐక్య పోరాటాలు చేయాలని చంద్రబాబు సూచించారు. అక్టోబరు 12న గుంటూరులో సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వ నమో దు ఓలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొన్ని నియోజక వర్గాల్లో వెనుకబడి ఉండడంపై ఇన్చార్జిలను చంద్ర బాబు నాయుడు ప్రశ్నించారు. సభ్యత్వ నమోదులో ఉమ్మడి జిల్లాలో అగ్రస్థానంలో గురజాల నియోజక వర్గం ముందంజలో ఉండటంపై ఆ నియోజకవర్గ ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్యే యరపతినేని చంద్రబాబు అభినందించారు. గుంటూరు తూర్పు, పశ్చిమ నియో జకవర్గాల్లో కార్యక్రమాల నిర్వహణలో నేతలమధ్య సమన్వయం సరిగా ఉండటం లేదని చంద్రబాబునా యుడు అసంతృప్తి వ్యక్తంచేశారు. గుంటూరు నగరం లో తెలుగుదేశం పార్టీకి గట్టిపట్టు ఉందని చెబుతూ లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సిందిగా రెండు నియోజ కవర్గాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీమంత్రులు ప్రత్తిపాటిపుల్లారావు, ఆలపాటి రాజే ం ఓద్రప్రసాద్, నక్కా ఆనంద్‌బాబు, మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు, గుంటూరు పార్లమెంటు అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, నర్సరావుపేట పార్లమెంటు అధ్యక్షుడు జివి ఆంజనేయులు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పార్టీనేతలు ధూళిపాళ నరేం ద్రకుమార్, నసీర్ అహమ్మద్, కోవెలమూడి రవీంద్ర, కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**ఇన్చార్జిలకు కొనసాగుతున్న బేటీలు - కోవూరు ఇన్చార్జిగా దినేష్ రెడ్డి**

పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్ చార్జిలకు అధినేత చంద్రబాబునాయుడు వరుస బేటీలు కొనసాగుతున్నాయి. మూడు నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం భేటీ అయ్యారు. చంద్రగిరి, కోవూరు, బాపట్ల ఇన్‌చార్జిలతో సమీక్షించారు. నియోజకవర్గాల ఇన్చార్జిలు పులవర్తి నాని, పోలంరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరేంద్ర వర్మ హాజరయ్యారు. కోవూరు ఇన్‌చార్జి బాధ్యతలు పోలంరెడ్డి కుమారుడు దినేష్ రెడ్డికి అప్పగిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. నేటితో 74 నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో అధినేత సమీక్షలు ముగిశాయి.



## క్రీడాకారులకు చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి: 36వ జాతీయ క్రీడలు ప్రారంభమైన సందర్భంగా క్రీడాకారులకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ట్విట్టర్‌లో శుభాకాంక్షలు తెలిపారు. 2002లో టీడీపీ హయాంలో జాతీయ క్రీడలను ఉమ్మడి ఏపీలో ఘనంగా నిర్వహించామని తెలిపారు. హైదరాబా ద్‌తో పాటు విశాఖను కూడా నాడు క్రీడా వేదికగా చేశామని అన్నారు. ఒంగోలు గిత్తను 'వీర' పేరుతో మస్కట్ గా పెట్టి నిర్వహించిన జాతీయ క్రీడల ద్వారా దేశం దృష్టిని ఆకర్షించామని చెప్పారు. దేశానికే తలమానికంగా ఉండేలా హైదరాబాద్లో పలు స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లను నిర్మించామన్నారు. క్రీడలను అనేకమంది తమ జీవిత లక్ష్యంగా ఎంచుకునే వాతావరణం కల్పించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చంద్రబాబు తెలిపారు.

## టిడిపి కార్యకర్తపై ఎమ్మెల్యే బియ్యపు అనుచరుల దాడి



శ్రీకాళహస్తి: వైసిపి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అనుచరులు శ్రీకాళహస్తి పట్టణ ఒకటో వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త పసల రామకృష్ణ (మాల)పై దాడి చేశారు. వైసిపి అక్రమాలను అడ్డుకున్నందుకు ఈ అరాచకానికి పాల్పడ్డారు. శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముఖ్య అనుచరులుగా ఉన్న వి.యం పల్లి స్థానికులు పసల సురేష్, పసల నాగరాజు, కయ్యూరి సాయికిరణ్, కయ్యూరి భాను, గోవర్ధన్, పసల వెను,కూలీ మహాదేవు , మడగల సాయి, చింతా ప్రసాద్ తదితర 50మంది అనుచరులు కార్యకర్త పసల రామకృష్ణపై కత్తులు, రాడ్లతో దాడి చేశారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలై ప్రాణపాయ పరిస్థితిలో స్పృహ తప్పి పడిపోయి అపస్మారక స్థితిలో ఉన్న రామకృష్ణను స్థానికులు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. గతంలో గంజాయి కేసు పెట్టాలని చూశారు. ఇసుక మాఫియా వంటి అక్రమాలను అడ్డుకుంటున్నందుకు ఇటువంటి భౌతికదాడు లకు దిగుతున్నారని స్థానిక నాయకులు ఆరోపించారు.

## విశాఖకు మేలు చేయడమంటే

# 'ఉక్కు'ను ప్రైవేటీకరించడమా?

- వైసీపీకి ఓటు వేస్తే చెరుకు యంత్రంలో చెయ్యిపెట్టినట్లే!
- రాష్ట్రాన్ని గంజాయి వ్యాపారంలో నెం.1 చేసిన జగన్
- టీడీపీ విజయనగరం పార్లమెంటు అధ్యక్షుడు కిమిడి నాగార్జున



**అమరావతి:** దశాబ్దాల తరబడి పోరాడి తెచ్చుకున్న స్టీల్ ప్లాంటును ప్రైవేటుపరం చేస్తే విశాఖను ఉద్ధరించినట్లా అని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటు అధ్యక్షులు కిమిడి నాగార్జున ప్రశ్నించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... విశాఖను అభివృద్ధి చేస్తామని వైసీపీ నేతలు మాట్లాడడం సిగ్గుచేటు. వారు ఏం చేస్తున్నారు? స్టీల్ ప్లాంటు గురించి ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ళలో రైల్వేజోన్ గురించి ఏనాడైనా కేంద్రంతో పోరాడారా?. విజయసాయిరెడ్డి రైల్వేజోన్ రేపొచ్చిద్ది, మాపొచ్చుద్ది అంటూ కాలం గడిపేస్తున్నారు. విశాఖపట్నాన్ని చంద్రబాబు నాయుడు విజన్ తో అభివృద్ధి చేశారు. కాస్మోపాలిటన్ సిటీగా మార్చి, ఐటీ, ఫైనాన్స్ ఇండస్ట్రీలను తీసుకువావలనే విజన్‌తో ముందుకు సాగారు. విశాఖను ఫిన్ టెక్ వ్యాలీగా మార్చేందుకు కృషిచేశారు. మిలీనియం టవర్స్ ఏర్పాటు చేసి వేలాది మందికి ఐటీ ఉద్యోగ అవకాశాలు కల్పించి సాఫ్ట్‌వేర్ రంగానికి హబ్‌గా మార్చారు. జగన్ రెడ్డి పరిపాలనా విధానం చూసి ఆ కంపెనీలన్నీ మూసుకొని వెనక్కి వెళిపోయే పరిస్థితి వచ్చింది. విశాఖపట్నాన్ని అభివృద్ధి చేశారా? వెనక్కి నెట్టారా? అనేదే వైసీపీ నేతలే సమాధానం చెప్పాలి. జగన్‌రెడ్డి పాలనలో ఒక పరిశ్రమని తీసుకురాలేదు. ఒక ఉద్యోగం ఇవ్వలేదు. రైతులని ఆదుకున్నది లేదు.

**తిరుగుబాటు మొదలవడంతో తెరపైకి 3 రాజధానులు**

ప్రజల్లో తిరుగుబాటు మొదలవడంతో వైసీపీ నాయకులు మూడు రాజధానులనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి ప్రాంతాల మధ్య చిచ్చు రేపుతున్నారు. రాజధానిని మూడు ముక్కలు కింద విడతీసి అందులో ఒక ముక్కని విశాఖపట్నానికి ఇస్తే ఉత్తరాంధ్రకి ఏదో జరిగిపోతుందని ఉత్తరాంధ్ర నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారు. జగన్‌రెడ్డి మూడున్నేరళ్ల పాలనలో ఉత్తరాంధ్రని ఏమైనా అభివృద్ధి చేశారా? ప్రజల మధ్య చిచ్చు పెట్టడం, దోచుకోవడం, దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలకు చేసిందేంటో ప్రజల ముందుకొచ్చి చెప్పగలరా? ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక్క ఇటుకైనా పేర్చిన పాపాన పోలేదు. శ్రీకాకుళం నుంచి భీమిలి తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే టూరిజం బాగా అభివృద్ధి చెందుతుంది. అరకు ప్రాంతాన్ని ఎంతో డెవలప్ చేయొచ్చు. ఆ ఆలోచనే చేసింది లేదు.

**అభివృద్ధి అక్కడే ఆగిపోయింది**

విశాఖపట్నం 2019లో టీడీపీ చేసిన అభివృద్ధి దగ్గరే ఆగిపోయింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక విజయనగరం జిల్లా భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి ఎందుకు ఆగిపోయింది. విజయనగరంలో తోటపల్లి కాల్వ చాలా ముఖ్యమైనది. రైతులని ఆదుకునే ప్రాజెక్ట్. 2015లో చంద్రబాబు దాన్ని ప్రారంభించారు. టీడీపీ అధికారంలోకి ఉన్నప్పుడు మంత్రులం దరూ కాలవలకు నీరు చేరడం, చెరువులు నిండడం, ప్రాజెక్ట్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షిస్తూ పర్యవేక్షించే వారు. మూడున్నరేళ్లలో బొత్స తోటపల్లి కాల్వ గురించి ఏనాడైనా సమీక్షించారా? వర్షాలు బాగా కురుస్తున్నా కాల్వ సరిగా ప్రవహించని దుస్థితి. కాల్వలో పిచ్చిమొక్కలు పెరగడంతో నీరు చివరి వరకు పారడం లేదు. చీపురుపల్లి, గరివిడి, గుర్ల మండలాల్లోని పొలాలకు నీరందని పరిస్థితి నెలకొందని రైతాంగం కన్నీళ్లు పెట్టుకుంటుంటే బొత్స ఏం చేస్తున్నారు?. నీటిని నియంత్రించేందుకు లష్కర్‌లని రూ. 8,000/- లు ఇచ్చి నియమించ లేకపోతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక విశాఖపట్నం, ఉత్తరాంధ్రలో భూకబ్జాలు పెరిగిపోయాయి. విశాఖపట్నం నుంచి దేశం మొత్తానికి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారు. చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధిలో నెం.1గా ఉంచాలనుకుంటే, జగన్ రెడ్డి గంజాయి అక్రమ రవాణాలో నెం. 1గా మార్చారు. ప్రజలు వైసీపీకి ఓటు వేస్తే చెరుకు రసం మిషన్‌లో చేయి పెట్టినట్లేనని కిమిడి నాగార్జున హెచ్చరించారు.

# బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వైసీపీ నేతలు

- బీసీలంతా ఏకమై జగన్ కోటను పగలగొట్టడం ఖాయం
- మండల్ విగ్రహదిమ్మ ధ్వంసంపై ఎమ్మెల్సీ బీటీ నాయుడు



కర్నూలు: బీసీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు బి.పి.మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్మించిన దిమ్మెను జగన్‌రెడ్డి ప్రభుత్వం కూల్చివేయడం అరాచకత్వానికి నిదర్శనమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు ధ్వజమెత్తారు. రోడ్లు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి జగన్‌రెడ్డి తన తండ్రి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నప్పుడు లేని అభ్యంతరాలు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మండల్ విగ్రహం ఏర్పాటు సమయంలో రావడం ఏమిటని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. బీసీలంతా ఏకమై జగన్‌రెడ్డి నియంతృత్వ కోటను పగలగొట్టడం ఖాయమని హెచ్చరించారు. కూల్చివేతలు తప్ప నిర్మించడమనేదే తెలియని దిక్కుమాలిన పాలకుడిగా జగన్‌రెడ్డి చరిత్రకెక్కారన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే ప్రజా వేదిక కూల్చారని, అప్పటి నుంచి ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు కూలగొడుతూనే ఉన్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఏకంగా ప్రజల ఆశలకు రూపం కల్పించిన మండల్ లాంటి మహనీయుని విగ్రహం ఏర్పాటును అడ్డుకుని జగన్ రెడ్డి నియంతృత్వ మనస్తత్వాన్ని చాటుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీసీలను అణగదొక్కడమే ధ్యేయంగా జగన్ పాలన**

మూడున్నరేళ్లుగా బీసీలను అణగదొక్కడమే ధ్యేయంగా జగన్‌రెడ్డి పాలన సాగుతోందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు కుదించి 16,800బీసీలకు రాజకీయ అవకాశాలను దూరం చేసి రాజకీయంగా ఎదుగుదల లేకుండాచేశారని మండిపడ్డారు. బీసీ సబ్‌ప్లాన్, కార్పొరేషన్లకు చెందిన రూ.30 వేల కోట్ల నిధులు మళ్లించినట్లు తెలిపారు. బీసీ భవన్ నిర్మాణం నిలిపేశారన్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అవకాశాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ తప్పుల్ని ప్రశ్నించిన బీసీ నాయకులపై దాడులుచేసి, అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. మూడున్నర సంవత్సరాలుగా బీసీలను అణగదొక్కడమే ధ్యేయంగా నడుచుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కూల్చివేతలు, అరాచకాలకు పాల్పడే విధానాలను జగన్‌రెడ్డి వీడాలని హితవు పలికారు. తక్షణమే బి.పి.మండల్ విగ్రహదిమ్మెను పునరుద్ధరించి, విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్ చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. లేకుంటే ప్రభుత్వం అనుమతించినా, లేకున్నా రాష్ట్ర వ్యాప్తంగా బి.పి.మండల్ విగ్రహాలను అన్ని మండలాల్లో ఏర్పాటుచేసి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకుంటామని బీటీ నాయుడు హెచ్చరించారు.

# ఏపీని చూపి తెలంగాణ టీచర్లను భయపెడుతున్న హరీష్‌రావు

◆ ఏపీ రాష్ట్ర దుస్థితికి నిదర్శనం ఇది

◆ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు



**అమరావతి:** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఏపీలో టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఆంధ్ర లో టీచర్ల పరిస్థితిని చూపించి తెలంగాణ టీచర్లని బయపెట్టడం ఏపీ దుస్థితికి అర్థం పడుతోంది. మంత్రి హరీష్ రావుని ఏపీకి వచ్చి చూడాలని మంత్రి బొత్స అంటున్నారు. ఉపాధ్యాయులకు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని తెలంగాణ మంత్రి వచ్చి పరిశీలించాలి? మంత్రి హరీష్‌రావు ఏపీకి వచ్చి ఉపాధ్యాయులతో మాట్లాడితే రాష్ట్రం పరువే పోతుంది. వైసీపీ ప్రభుత్వం టీచర్ల చేత విద్యాబోధన కంటే మద్యం విక్రయాలు, మరుగుదొడ్ల శుభ్రతపైనే దృష్టిపెట్టించింది. కరోనా సమయంలో మద్యం షాపుల దగ్గర టీచర్లని కాపలా పెట్టారు. పాఠశాలల్లోని మరుగుదొడ్లన్నీ ఫోటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేసే బాధ్యత టీచర్లకి అప్పగించారు. మధ్యాహ్న భోజన పథకాల బాధ్యత టీచర్లకే ఉంది.

## టీచర్లకు అనవసర బాధ్యతలు అప్పగింత

బోధించే పనికన్నా అనవసరమైన బాధ్యతలని ఉపాధ్యాయులకు అప్పగించారు. నాడు - నేడు అని కరోనా సమయంలో కూడా ప్రధానోపాధ్యాయులతో పనులు చేయించారు. కరోనా సమయంలో టీచర్లు చాలా మంది చనిపోయారు. వారిని ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదు. ఏపీలో తమ పరిస్థితి బాగోలేదని ఉపాధ్యాయ సంఘాలే చెబుతున్నాయి. నూతన విద్యా విధానం అని అంగన్‌వాడీలు, ప్రీ స్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్, ప్రైమరీ స్కూళ్లన్నింటిని కలిపేశారు. అలా చేయటం వల్ల స్కూళ్లు దూరమై చాలా మంది పిల్లలు బడికి దూరమవుతున్నారు. మునిసిపల్ టీచర్ల బాధ్యత ప్రభుత్వమే తీసుకుంది. ఆ స్కూళ్లని జిల్లా పరిషత్ పాఠశాలలో కలిపారు. ఆ టీచర్లకు జీతాలు లేక మొత్తుకుంటున్నారు.

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

విద్యా వ్యవస్థని మొత్తం అస్తవ్యస్తం చేశారు. నిజంగానే హరీష్‌రావు మన రాష్ట్రానికి వచ్చి నలుగురు టీచర్లతో మాట్లాడితే మన రాష్ట్రం పరువు పోతుంది. మన రాష్ట్రానికి వచ్చి చూసుకోమని మన పరువు పోయే నిర్ణయం ఎందుకు తీసుకున్నారో బొత్స సత్యనారాయణ చెప్పాలి. రాష్ట్రంలో టీచర్లు మాత్రమే కాదు, ఉద్యోగస్థుల పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉంది. పీఆర్సీ ఇచ్చాం, రిటైర్మెంట్ వయసు 60నుంచి 62 సంవత్సరాలు పెంచామని గొప్పలు చెప్పుకుంటున్నారు. 60 నుంచి 62 ఏళ్లు పెంచమని ఉద్యోగులే వరూ అడగలేదు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. దాని వల్ల ఆర్టీసీ ఉద్యోగులేమైనా సంతోషంగా ఉన్నారా?. సీపీఎస్‌పై అవగాహన లేకుండా హామి ఇచ్చామని, దేశంలో ఇంత బహిరంగంగా క్షమాపణ కోరిన నాయకులు వైసీపీ నేతలు తప్ప మరెవరూ లేరు. గ్యారెంటీ పెన్షన్ స్కీం అని జీవో ఇస్తున్నారు. దాని మీద ఉద్యమం చేసిన ఉపాధ్యాయుల పరిస్థితి ఏంటి?. ఉపాధ్యాయులపై పెట్టిన కేసులు విత్ డ్రా చేయాలని మండలిలో సభ్యులు అడిగితే.. దానికి మంత్రి బొత్స సీఎం ఇల్లు ముట్టడంటే ఊరుకుంటామా అని సమాధానమిచ్చారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల మీద కక్ష పూరితంగా కేసులు పెట్టిందని ఆయన వ్యాఖ్యల్లోనే స్పష్టం అయింది. ఉద్యోగుల జీపీఎఫ్ సొమ్ము విత్ డ్రా చేశారని స్వయాన కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. 5 డీఏలని పీఆర్సీకి సంబంధించి విడుదల చేశారు. అరియర్స్ రిటైర్మెంట్ అప్పుడు ఇస్తాం అన్నారు. ఎవరికి ఎంత ఇచ్చారనే లెక్కలు ప్రభుత్వం దగ్గర లేవు. ఉద్యోగస్థులు కూడా అడగడం మానేశారు.

## తెలంగాణలో కాంట్రాక్ట్ ఉద్యోగుల పర్మినెంట్‌కు కమిటీ

తెలంగాణలో కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడానికి కమిటీ వేసి జీవో ఇచ్చింది. దానిపై హైకోర్టు క్లియరెన్స్ ఇస్తే ఆ దిశగా తెలంగాణ సాగుతోంది. మన ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంటూ మంత్రుల కమిటీని వేశారు. కమిటీలతో కాలయాపన చేస్తున్నారు తప్ప ముందుకు సాగడం లేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాధానం చెప్పే వ్యవస్థ ఉండాలి కనుక ఏపీ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ (ఆప్కాస్) అని పెట్టారు. ఉద్యోగులకు అక్టోబరు నెల జీతాలు నవంబర్ 1న వస్తాయి. ఆప్కాస్‌లోని 99వేల మంది ఉద్యోగులకు ఏ నెలలోను పూర్తి జీతాలను చెల్లించలేదు. సగం జీతం చెల్లించి మిగిలినది రెండు, మూడు నెలలకి ఒకసారి జీతాలు ఇస్తారు.

నూతన విద్యావిధానం పేరుతో బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా అమలు చేయని విధానాలు వైసీపీ ప్రభుత్వం అమలుచేస్తోంది. జగన్‌రెడ్డి ప్రియ శిష్యుడు వెంకట్రామి రెడ్డి ఉద్యోగుల సంఘం ప్యానెల్‌లో పోటీ చేసి ఓడిపోతే కోర్టుకు వెళ్లి మరీ స్టే తెచ్చారు. కానీ రిజల్ట్ ని తారుమారు చేయలేకపోయారు. అధికార అహంకారంతో ఉద్యోగస్థులని కంట్రోల్ చేయాలనుకుంటే సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారు. ఉద్యోగులకు ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు బాకీ ఉంది, అవి చెల్లించాలి. ఉద్యోగులను మోసం చేసినందుకు జగన్‌రెడ్డికి వారు ఖచ్చితంగా రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని అశోక్‌బాబు హెచ్చరించారు.

# టీడీపీ పోరాటంతో అంగన్వాడీ సూపర్ వైజర్ నియామకాల నిలిపివేత

స్వాగతించిన టిడిపి అంగన్వాడీ-డ్వాక్రా సాధికార సంఘం

**అమరావతి:** అంగన్వాడీ కార్యకర్తల పదోన్నతిలో సూపర్ వైజర్లుగా నియమించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియను హైకోర్టు నిలిపేయడాన్ని తెలుగునాడు అంగన్వాడీ- డ్వాక్రా సాధికారసంఘం స్వాగతించింది. టీడీపీ పోరాటంలో భాగంగానే న్యాయస్థానంలో ఈ విధమైన తీర్పు వచ్చిందని తెలుగునాడు అంగన్వాడీ-డ్వాక్రా సాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత శుక్రవారం పేర్కొన్నారు. అధికారపార్టీ నేతలు కమీషన్లకు కక్కుర్తిపడి పోస్టులను అమ్ముకునేందుకు బేరాలు సాగించారని ఆరోపించారు. సూపర్ వైజర్ పోస్టుల పదోన్నతికి సంబంధించి 45మార్కుల రాత పరీక్ష నిర్వహణ వరకూ సవ్యంగానే నడిచిందని, ఆ పరీక్షల్లో ఉత్తీర్ణలైన వారికి 5 మార్కుల స్పోకెన్ ఇంగ్లీష్ ఆడియో పరీక్ష పెట్టడాన్ని మాత్రం ఒక పద్ధతి లేకుండా గందరగోళం చేశారన్నారు. పరీక్షల్లో అభ్యర్థుల మార్కులు తెలపకుండా ఆడియో పరీక్ష నిర్వహించడం పలు అనుమానాలను కలిగించిందని, అవకతవకలన్నీ గుర్తించే సెప్టెంబర్ 27న స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. తమ పోరాట ఫలితంగానే అర్హులకు న్యాయం జరిగేలా గురువారం హైకోర్టు అంగన్వాడీ సూపర్ వైజర్ల ప్రక్రియ నిలుపుదల చేసిందన్నారు. వైసీపీ నేతల అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని, నిజమైన అంగన్వాడీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని స్పష్టం చేశారు.



# ఉత్సాహంగా కొనసాగుతున్న రాజధాని రైతుల పాదయాత్ర

## సంఘీభావం తెలిపిన టిడిపి సీనియర్ నేతలు పట్టాభి, పుల్లారావు, వెంకటరాజు, బాపిరాజు





(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

మొక్కవోని ధైర్యం, పట్టుదలతో అమరావతి రైతులు నిర్వహిస్తున్న పాదయాత్రకు పశ్చిమగోదావరి జిల్లాలో అనూహ్య స్పందన లభిస్తోంది. 19రోజైన శుక్రవారం అమరావతి టు అరసవిల్లి మహా పాదయాత్ర దెందులూరు నియోజకవర్గం పెరుగుగూడెం నుంచి ఉదయం 8.30గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నం తిమ్మాపురంలో భోజన విరామం తీసుకున్నారు. అనంతరం ద్వారకా తిరుమల వరకు పాదయాత్ర కొనసాగింది. 19వ తేదీరోజు పాదయాత్రలో తెలుగు దేశం పార్టీకి చెందిన సీనియర్ నేతలు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎంపి మాగంటి బాబు, జడ్ పి మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, టిడిపి ప్రోగ్రామ్స్ కమిటీ ఇన్ చార్జి మద్దిపాటి వెంకట్రాజు,గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఏలూరు పార్లమెంటు అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. రాజధాని రైతులు, తెలుగుదేశం నేతలకు దారి పొడవునా జనం పూలు చల్లుతూ, హారతులిస్తూ బ్రహ్మరథం పట్టారు. దేశంలో ఇదివరకెన్నడూ లేని విధంగా అమరావతి రైతుల పాద యాత్ర ఉక్కు సంకల్పంతో కొనసాగుతుందని, వారి లక్ష్యం నెరవేరుతుందని టిడిపి నేతలు పేర్కొన్నారు.

### చరిత్ర పుటల్లో నిలచే పోరాటం మాది!

అమరావతి జేఏసీ నేత గద్దే తిరుపతిరావు మాట్లాడుతూ అమరావతి టు అరసవల్లి దేశవ్యాప్తంగా సంచలన సృష్టిస్తోందని,తమ పోరాటం చరిత్రపుటల్లో నిలచిపోతుందని అన్నారు. సుమారు 10మంది రాష్ట్ర మంత్రులు మంత్రులు పాదయాత్రపై అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని,మమ్మల్ని ప్రభుత్వంమోసం చేసింది నిజంకానప్పుడు మాపై విమర్శలు చేయాల్సిన అవసరం వారికేం వచ్చిందని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయంపై నిరసన తెలియజేయడం తమకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని,పాదయాత్రలో రెచ్చగొట్టే చర్యలు, దాడులు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.దీనిపై డిజిపి ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపైన,ముఖ్యమంత్రిపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. అందుకే ప్రజల్లో ముఖ్య మంత్రే స్వయంగా విద్వేషాలురెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రజలు ఆలోచన చేయాలని తిరుపతిరావు విజ్ఞప్తి చేశారు.

### వారు అసలు మంత్రులేనా?

జేఏసీ నేత రాయపాటి శైలజ మాట్లాడుతూ అమరావతి మహిళలు ఇళ్ళల్లో మగాళ్లు లేరా అని మంత్రులు మాట్లాడుతున్నారు,వారు అసలు మంత్రులేనా అనే అనుమానం కలుగుతోందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏదో చేసేస్తుంది అని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఒక్క సెంటు భూమి ఇస్తే రైతుల కష్టాలు ఏమిటో తెలుస్తుందని అన్నారు.మరో ఏడాదిలో రైతులకు ఇచ్చిన కౌలు అగ్రిమెంట్ గడువుకూడా ముగిసిపోతుంది, అప్పుడు భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వైసిపి కి ఉత్తరాంధ్ర మీద ప్రేమ కాదు.. విశాఖ ఆస్తులపైనే వాళ్ళ కన్ను అని అన్నారు. ఉత్తరాంధ్రలో పాదయాత్రను అడుగు పెట్ట నివ్వము అని మంత్రులు మాట్లాడుతున్నారు. ఉత్తరాంధ్రకు వస్తేనరికేస్తాం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మీతాత జాగీరు కాదని అన్నారు. పాదయాత్రమహిళలపై జాగ్రత్తగా మాట్లాడండి. ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెప్పి తీరుతామని హెచ్చరించారు. న్యాయమైన అమరావతి పోరాటం ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆపేది లేదు, అంతిమంగా రాజధానిరైతులదే విజయమని శైలజ పేర్కొన్నారు.












# జాతీయ సినిమా అవార్డులు ప్రదానం

## తెలుగులో అవార్డులు అందుకున్న థమన్, సందీప్‌రాజు, సంధ్య, రాంబాబు, సుధ



న్యూఢిల్లీ: 68వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం ఢిల్లీలో శుక్రవారం ఘనంగా జరిగింది. 2020 సంవత్సరం విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులు అందజేశారు. జాతీయ ఉత్తమ నటులుగా సూర్య, అజయ్ దేవగన్? అవార్డులు అందుకున్నారు. బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ అవార్డు ఎస్. థమన్(అలవైకుంఠపురంలో)కు, బెస్ట్ తెలుగు ఫిల్మ్ అవార్డు కలర్ ఫోటోకు లభించింది, దాని డైరెక్టర్ సందీప్ రాజ్‌కు, బెస్ట్ కొరియోగ్రాఫర్ అవార్డు సంధ్యా రాజు(నాట్యం)కు, బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు రాంబాబు(నాట్యం)కు, బెస్ట్ బ్యాక్?గ్రౌండ్ స్కోర్ అవార్డు జీవీ ప్రకాష్(సూరారై పొట్రు)కు, ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డు సుధా కొంగర(ఆకాశమే హద్దురా)కు అందజేశారు.

తెలుగులో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన అల వైకుంఠపురంలో చిత్రానికి జాతీయ ఉత్తమ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎస్.థమన్ ఎంపికయ్యారు. సుహాస్, చాందినీ చౌదరి కాంబి నేషన్‌లో సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన కలర్ ఫొటో జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైంది. భారతీయ సంప్రదాయ నృత్యం ఆధారంగా రూపొందిన 'నాట్యం' చిత్రం ద్వారా కూచిపూడి డాన్సర్ సంధ్యారాజు కథానాయికగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి నిర్మాత కూడా ఆమే. సంధ్యారాజు,కమల్ కామరాజు, రోహిత్ బెహల్ ప్రధాన పాత్రధారులుగా రూపొందిన ఈ చిత్రానికి రేవంత్ కోరుకొండ దర్శకత్వం వహించారు.




## మేనిఫెస్టోలో తప్పుగా భారత్ మ్యాప్. . శశి థరూర్ క్షమాపణలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, కేరళ ఎంపీ శశి థరూర్ తన మేనిఫెస్టోలో భారత్ మ్యాప్‌ను తప్పుగా ప్రచురించి, ఆ తరువాత క్షమాపణలు చెప్పారు. ఆయన విడుదల చేసిన మేనిఫెస్టోలోని మ్యాప్‌లో జమ్ముకశ్మీర్, లడఖ్ ప్రాంతాలు లేవు. ఈ మ్యాప్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు, ముఖ్యంగా బీజేపీ వారు తీవ్ర స్థాయిలో స్పందించారు. అతనిపై మండిపడుతున్నారు. గాంధీ కుటుంబం ప్రసన్నం కోసమే శశి థరూర్ ఇలా చేశారని బీజేపీ ఐటీ సెల్ ఇన్‌చార్జి అమిత్ మాల్వియా ట్విట్టర్‌లో విమర్శించారు. కాగా, తప్పుడు భారత్ మ్యాప్‌పై శశి థరూర్ బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఎవరూ ఉద్దేశ పూర్వకంగా అలాంటి పనులుచేయరని ట్వీట్‌చేశారు.వాలంటీర్ల బృందం వల్ల ఈ పొరపాటు జరిగినట్లు తెలిపారు.

PROGRESS WITH CONGRESS




# కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఖర్గే, శశి మధ్య పోటీ

## ఇద్దరూ నిమినేషన్లు దాఖలు





న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికల కోసం ఆ పార్టీ సీనియర్ నేత, గాంధీ కుటుంబానికి అత్యంత నమ్మకస్థుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, కేరళ ఎంపీ శశి థరూర్ శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జార?ండ్ నేత కేఎన్ త్రిపాఠి కూడా అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేశారు. ఢిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదన్ మిస్త్రీకి వారు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అయితే, ఖర్గే, శశి మధ్యే పోటీ ఉంటుందని భావిస్తున్నారు. వచ్చే నెల 17న ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసే సమయంలో ఖర్గే అభ్యర్థిత్వం తెరపైకి రావడం అందరినీ ఆశ్చర్యపరచింది. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ గురువారం రాత్రి సమావేశమై చర్చించారు. శుక్రవారం ఉదయం 10 జనపథ్‌కు ఖర్గేను పిలిచారు. సాయంత్రం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. గాంధీ కుటుంబం మద్దతుతో ఖర్గేనే కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుస్తారని భావిస్తున్నారు. ఖర్గే గెలిస్తే బాబూ జగ్జీవన్ రామ్ తర్వాత కాంగ్రెస్ పార్టీకి రెండవ అధ్యక్షుడవుతారు. జగ్జీవన్ రామ్ 1970–71లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు.

### ఖర్గే 9 సార్లు ఎమ్మెల్యే, 3 సార్లు ఎంపీ

80 ఏళ్ల వయసున్న ఖర్గే ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు లోక్‌సభ సభ్యునిగా విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. గతంలో ఆయన కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పని చేశారు. ఖర్గేకు అధిష్టానవర్గం మద్దతు ఉందని ప్రచారం జరుగుతోంది. ఖర్గే నామినేషన్ పత్రంపై 30 మంది నేతలు సంతకాలు చేశారు. ఏకే ఆంటోనీ, అశోక్ గెహ్లాట్, అంబికా సోనీ, ముకుల్ వాస్నిక్, ఆనంద్ శర్మ, అజయ్ మాకెన్‌లు ఖర్గేకు మద్దతు పలికారు.






## ఉక్రెయిన్ భూభాగాన్ని రష్యా ఆక్రమించడంపై

# భద్రతామండలిలో అత్యవసర సమీక్ష

### రష్యా వైఖరిని ఖండిస్తూ అమెరికా తీర్మానం

ఐక్యరాజ్యసమితి: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శుక్రవారం ఉక్రేనియన్ భూభాగాన్ని రష్యా స్వాధీనం చేసుకోవడంపై ఒక ప్రత్యేక సెషన్ నిర్వహించింది. ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి లిండా థామస్-గ్రీన్‌ఫీల్డ్ సమావేశం ప్రారంభంలో మాట్లాడుతూ, "భద్రతా మండలి చేయవలసిన పని ఇదే. సార్వభౌమాధికారాన్ని రక్షించండి, ప్రాదేశిక సమగ్రతను కాపాడండి, శాంతి భద్రతలను నెలకొల్పండి" అని సమావేశం ప్రారంభంలో చెప్పారు. "ఐక్యరాజ్యసమితి ఒక దేశాన్ని బలవంతంగా మరొక దేశాన్ని స్వాధీనం చేసుకోవడానికి అనుమతించకూడదనే ఆలోచనతో నిర్మించబడింది" అని ఆమె చెప్పారు. యునైటెడ్ స్టేట్స్, అల్బేనియాతో కలసి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఉక్రెయిన్‌లోని రష్యా-ఆక్రమిత ప్రాంతాలలో జరిగిన చట్టవిరుద్ధమైన ప్రజాభిప్రాయ సేకరణలను ఖండిస్తున్నాం, ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఎటువంటి మార్పులను గుర్తించవద్దని అన్ని దేశాలకు పిలుపునిస్తూ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఫిబ్రవరి 24న ప్రారంభించిన దండయాత్రను ముగించి ఉక్రెయిన్ నుండి వెంటనే దళాలను ఉపసంహరించుకోవాలని రష్యాకు అమెరికా సూచించింది. ఫ్రాన్స్ నేతృత్వంలోని భద్రతా మండలిలో రష్యా ఐదు శాశ్వత సభ్య దేశాలలో ఒకటిగా ఉన్న నేపథ్యంలో అమెరికా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వీటో చేస్తుందని ఖచ్చితంగా తెలిసినప్పటికీ సెషన్‌తో ముందుకు సాగింది. జనరల్ అసెంబ్లీలో ఓటింగ్ కోరతామని యుఎస్ విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ శుక్రవారం తెలిపారు. "రష్యా తన బాధ్యతలను నిర్వర్తించకుండా భద్రతా మండలిని అడ్డుకుంటే ప్రతి దేశానికి ఓటు ఉన్న యుఎన్ జనరల్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెడతాం, బలవంతంగా సరిహద్దులను తిరిగి గీయడం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేయాలని సభ్యదేశాలను కోరతామని బ్లింకెన్ వాషింగ్టన్‌లో విలేకరులతో అన్నారు. "ఈ చర్యలను ఖండించడంలో ప్రతి దేశం బాధ్యత ఉంది," అని ఆయన అన్నారు.

## యుఎస్ సుప్రీంకోర్టు జడ్జిగా తొలి నల్లజాతి మహిళ కెతంజీ బ్రౌన్



వాషింగ్టన్: యుఎస్ సుప్రీంకోర్టు జడ్జిగా తొలి నల్ల జాతి మహిళ కెతంజీ బ్రౌన్ జాక్సన్ (52) యుఎస్ సుప్రీం కోర్టులో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జో బిడెన్ ద్వారా ఉన్నత న్యాయస్థానానికి నామినేట్ చేయబడిన కెతంజీ బ్రౌన్ జాక్సన్ యునైటెడ్ స్టేట్స్‌లోని కొన్ని ముఖ్యమైన సామాజిక, చట్టపరమైన అంశాలను పరిష్కరించే విభాగంలో జడ్జిగా ఉంటారు. అమెరికా సుప్రీం కోర్టులో మొట్టమొదటి నల్లజాతి మహిళగా కెతంజీ బ్రౌన్ జాక్సన్ రికార్డు సృష్టించారు. శుక్రవారం వాషింగ్టన్‌లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు జో బిడెన్, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ పాల్గొన్నారు. బిడెన్ తన ఎన్నికల ప్రచారంలో దేశంలోని అత్యున్నత న్యాయ సంస్థకు మొదటి ఆఫ్రికన్-అమెరికన్ మహిళను నియమిస్తానని వాగ్దానం చేశాడు. పదవీ విరమణ చేసిన జస్టిస్ స్టీఫెన్ బ్రేయర్ (84) స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టారు.

# నాటోలో ఫాస్ట్ ట్రాక్ సభ్యత్వం కోసం ఉక్రెయిన్ దరఖాస్తు

కైవ్: "అలయన్స్ ప్రమాణాలతో మా అను కూలతను మేము ఇప్పటికే నిరూపించాము. నాటోలో వేగవంతమైన ప్రవేశం కోసం ఉక్రెయిన్ దరఖాస్తుపై సంతకం చేయడం ద్వారా మేము నిర్ణయాత్మక అడుగు వేస్తున్నాము" అని ఉక్రెయిన్ అధ్య క్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ చెప్పాం ం. ఉక్రెయిన్‌లోని నాలుగు మాస్కో ఆధీనంలోని ప్రాంతాలను రష్యా అధికారికంగా స్వాధీనం చేసుకున్న తర్వాత కైవ్ ఫాస్ట్ ట్రాక్ నాటో సభ్యత్వాన్ని అభ్యర్థిస్తున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ శుక్రవారం తెలిపారు. "మేము ఇప్పటికే (%చీయూా%) కూటమి ప్రమాణాలతో మా అనుకూలతను నిరూపించాము" అని జెలెన్స్కీ సోషల్ మీడియాలో ఉక్రేనియన్ ప్రెసిడెన్సీ పోస్ట్ చేసిన వీడియోలో తెలిపారు. రష్యా ఫెడరేషన్ అధ్యక్షుడిగా పుతిన్ ఉన్నంత కా లం రష్యాతో ఉక్రెయిన్ ఎలాంటి చర్చలు జరపదని, కొత్త అధ్యక్షుడితో చర్చలు జరుపుతామని జెలెన్స్కీ చెప్పారు.



క్రెమ్లిన్‌లో జరిగిన ఒక వేడుకలో మాస్కో-ఆక్రమిత నాలుగు ఉక్రేనియన్ ప్రాంతాలు డొనె ట్స్క్, ఖెర్సన్, లుగాన్స్క్, జపోరి జ్జి యాలను కలుపుకోవడానికి పుతిన్ ఒప్పందాలపై సంతకం చేసిన తర్వాత జెలన్స్కీ స్పందించా రు. పాశ్చాత్య రాజధానులు, అంతర్జా తీయ సంస్థలు గుర్తించని ప్రజాభి ప్రాయ సేకరణలలో రష్యాలో భా గం కావడానికి ఆప్రాంతాలు అను కూలంగా ఓటు వేశాయని విలీన మైన భూభాగాల క్రెమ్లిన్ అనుకూ ల నాయకులు పేర్కొన్నారు.

# పాతపట్నంలో మూడో రోజుకు చేరిన నిరాహార దీక్ష



పాతపట్నం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలోని ఎల్.ఎన్.పేట మండలంలో టీడీపీ శ్రేణులు 3వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరు తొలగించడం వెనుక జగన్ కుట్రపూరిత రాజకీయం దాగి ఉందని, ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే యూనివర్సిటీ పేరును తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని కలమట హెచ్చరించారు.

# మహనీయుడు పేరు తొలగించడం దుర్మార్గం

● రాజాంలో కోండ్రు మురళి ఆధ్వర్యంలో మూడో రోజు రిలే నిరాహార దీక్ష

రాజాం: తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన పేరుతో ఉన్న హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడంపై రాజాం నియోజక వర్గ హెడ్ క్వార్టర్స్ అంబేద్కర్ జంక్షన్ వద్ద నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో శ్రేణులు మూడో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ చారిత్రక తప్పిదం చేశారని, వెంటనే ఎన్టీఆర్ పేరును వర్సిటీకి తిరిగి నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగర మండల నాయకులు,పెద్దలు, సర్పంచ్‌లు, ఎంపీటీసి లు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# రాజకీయ పబ్బం గడుపుకునేందుకే మూడు రాజధానులు

● అమరావతి రైతుల పాదాయాత్రకు గోరంట్ల బుచ్చయ్యచౌదరి సంఘీభావం



గోపాలపురం: అమరావతి రైతులను జగన్‌రెడ్డి అన్ని విధాలుగా మోసం చేశారని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ పబ్బం గుడుపుతున్నారని టీడీపీ సీనియర్ నేత, ఎ మ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రైతులు చేపట్టిన మహాపాదయాత్ర శుక్రవారం నియోజకవర్గంలోని పెరుగూడెం నుంచి ద్వారకా తిరుమల మధ్య సాగింది. ఈ యాత్రకు బుచ్చయ్య చౌదరి సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. జగన్‌రెడ్డి ఏం చేసినా అమరావతి రాజధానే రాష్ట్రానికి రాజధానిగా ఉంటుందన్నారు. రైతులు చేపట్టి యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నున్న కృష్ణ, కురికూరి కిషోర్, గంగిన నాని, సింగ్ సురేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అహంకారం దిగే రోజు దగ్గరలోనే ఉంది

● చిత్తూరులో టీడీపీ శ్రేణుల ఆందోళన



చిత్తూరు: బడుగు బలహీన వర్గాల అభ్యుదయ రథసారధి, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వర ప్రసాద్ (బి.పి.మండల్) విగ్రహ ఏర్పాటుకు ఉద్దేశించిన దిమ్మెను గుంటూరు నగరపాలక సిబ్బంది కూల్చివేయడం అత్యంత దుర్మార్గమని చిత్తూరు ఎమ్మెల్సీ దొరబాబు విమర్శించారు. శనివారం చిత్తూరులో టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. చిత్తూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ మాజీ హోం మంత్రి, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలతో పాటు బీహార్ నుండి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి మనుమడు ఎంతో గొప్పగా గౌరవ సూచకంగా ఏర్పాటు చేసుకున్న విగ్రహ దిమ్మెను కూల్చివేయడం జగన్‌రెడ్డి దుర్మార్గానికి పరాకాష్ట అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలను కూల్చివేయడం ఎన్నటికీ సాధ్యం కాదని జగన్‌రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. అధికార పక్షంలో ఉండి కూడా బీసీ వర్గాలపై జరిగే దాడులను నిరసించి ప్రభుత్వానికి చుక్కలు చూపించారు. మైనార్టీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అరాచకాలను ఎదురించిన బడుగుల బాంధవుడు. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్ర నిర్ణయాన్ని కూడా ఎదురించి బడుగుల కోసం పోరాడిన ధీశాలి బి.పి.మండల్. పౌర హక్కుల కమిషన్ ఛైర్మన్ గా ప్రభుత్వ, విద్య సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు అండగా నిలిచారు. జగన్ రెడ్డి చేస్తున్న నీతి మాలిన, బడుగు బలహీన వర్గాల వ్యతిరేక చర్యలు త్వరలోనే ఆయన అధికారానికి సమాధి కట్టబోతున్నాయని గుర్తుంచుకోవాలన్నారు.

# కొత్తవి కట్టడం చేతగాదు ఉన్నవాటికి మీ తండ్రి పేరు పెడతారా?

● ఎమ్మిగనూరులో బి.వి జయనాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



ఎమ్మిగనూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎమ్మిగనూరులో టీడీపీ శ్రేణులు చేపట్టి రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్ష వారికి జయనాగేశ్వర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. దీక్షలో కూర్చున్న వారికి నల్ల జెండా, రిబ్బన్‌లు వేసి దీక్ష చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిపాలన చేతగాక పాత ప్రభుత్వాలు కట్టిన యూనివర్సిటీలకు తన తండ్రి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై జీవీ ఆంజనేయులు ఆగ్రహం



నరసరావుపేట: హెల్త్ యూనివర్సిటీ ఎన్టీఆర్ పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టాలనుకోవడం నీచమైన చర్యని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పుకు నిరసనగా ఈపూరు మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక శివయ్య స్థూపం సెంటర్ నందు నిరసన దీక్షలు చేపట్టారు. శిబిరానికి మద్దతుగా హాజరై దీక్షను ప్రారంభించిన జీ.వి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడితే ఆ పేరు తొలగించే నైతిక హక్కు జగన్‌కు ఎక్కడుందన్నారు. వైసిపి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసుకున్న మెడికల్ కాలేజీలకు వైయస్సార్ పేరు పెట్టుకోవచ్చు కదా అని హితవు పలికారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి జగన్మోహన్ రెడ్డి ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి అనుచిత నిర్ణయాలు తీసుకుంటే టిడిపి ప్రజా పోరాటం ద్వారా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్పుపై గన్నవరంలో టీడీపీ శ్రేణుల నిరాహార దీక్ష



గన్నవరం:వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ గన్నవరం మండల టీడీపీ నాయకులు శుక్రవారం రిలే నిరాహార దీక్ష

● సంఘీభావం తెలిపిన పలువురు ముఖ్య నేతలు

చేపట్టారు. కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఈ నిరసన దీక్షలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ నిరసన దీక్షకు మాజీ ఎంపీ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు, ఎమ్మెల్సీ టీడీపీ ఇన్‌ఛార్జ్ బచ్చుల అర్జునుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జగ్గయ్యపేట పరిశీలకులు దొంతు చిన్నా తదితరులు సంఘీభావం తెలిపారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణమని, వెంటనే వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విజయనగరంలో సంతకాల సేకరణ

● పాల్గొన్న అశోక్‌గజపతిరాజు

విజయనగరం: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ పేరును మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విజయనగరంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు వర్సిటీకి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పొలిట్‌బ్యూరో సభ్యులు పి. అశోక్‌గజపతిరాజు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు. ఎన్టీఆర్ పేరు తొలగించి రాష్ట్ర ప్రభుత్వం చారిత్రిక తప్పిదం చేసిందని పలువురు నేతలు మండిపడ్డారు.



ఎన్టీఆర్ పేరు హెల్త్ యూనివర్సిటీకి తిరిగి నియమించే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి బాదుడుకు విలవిల్లాడుతున్న జనం : దేవగుడి భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు: జగన్‌రెడ్డి బాదుడుకు రాష్ట్రంలో ప్రజలు అల్లాడిపోతున్నారని, నిత్యావసరల ధరలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలతో పాటు గ్యాస్, పెట్రోల్,

● జమ్మలమడుగులో బాదుడే బాదుడు

డీజిల్ ధరలు భారీగా పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం కొండాపురం మండలం సంకేపల్లె పంచాయతీ పరిధిలోని మృగంపల్లె గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నాటి చంద్రన్న పాలనకు, నేటి వైసీపీ అరాచక పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించేలా రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడలో రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

● సంఘీభావం తెలిపిన మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు

గుడివాడ: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని నిరసిస్తూ గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గుడివాడ రూరల్ మండలం మోటూరు అడ్డరోడ్డు వద్ద చేపట్టిన దీక్షకు మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు సంఘీభావం తెలిపారు. వైసీపీ ప్రభుత్వ పక్షపాత ధోరణికి నిదర్శనమే ఈ పేరు మార్పు అని, ఎన్టీఆర్ అభిమానిని అని చెప్పుకునే కొడాలి నానిని వర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చితే ఇంత వరకు ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయాల్లో వచ్చిన కొడాలి నాని ప్రభుత్వ నిర్ణయాన్ని గుడ్డిగా ఎందుకు సమర్థిస్తున్నారో చెప్పాలన్నారు. అనంతరం రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...



ప్రజల్లో జగన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు చేశారని అన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించే వరకు తమ పోరాటం చేపడతామన్నారు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకోలేని వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనపర్తి నియోజకవర్గం రంగంపేటలో శ్రేణుల నిరాహార దీక్ష



అనపర్తి: విజయవాడలోని ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ అనపర్తి నియోజకవర్గం రంగంపేట గ్రామంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాజమండ్రి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అల్ల గోవింద్, టీడీపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్పుపై మాజీ మంత్రి గొల్లపల్లి నిరాహార దీక్ష

● రాజోలులో టీడీపీ శ్రేణుల ఆందోళన



రాజోలు: ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించి, జగన్ తండ్రి వైఎస్ఆర్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ రాజోలులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ మేరకు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన దీక్షలో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన ఆయన దీక్షలో కూర్చునవారికి నల్ల జెండాలు కప్పి దీక్ష చేపట్టారు. దాదాపు 36 సంవత్సరాల క్రితం విజయవాడలో హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ స్థాపించగా ఆయన గుర్తుగా ఆనాడు చంద్రబాబు... యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు నామకరణం చేశారని, ఇందులో ఏమాత్రం సంబంధం లేని వైఎస్ఆర్ పేరు పెడుతూ జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఈ మేరకు జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో కాపీలను దగ్ధం చేశారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెడనలో కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష

పెడన: ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ నియోజకవర్గంలోని కత్తివెన్ను మండలంలో కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరిలో రిలేనిరాహార దీక్ష

● పాల్గొన్న పలువురు టీడీపీ నేతలు



కనిగిరి: ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి వైఎస్సార్ అని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ మేరకు కనిగిరి పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వారు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ... ప్రపంచంలోనే ఎన్టీఆర్‌కు ఎంతో మంచిపేరు వుందని, అలాంటిది తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి తన తండ్రి వైఎస్సార్ పేరు పెట్టడం సిగ్గుచేటన్నారు. నూతన విశ్వవిద్యాలయాలను స్థాపించడం చేతకాక వున్నవాటికి పేరు మార్పు చేయడం శోచనీయమని ఎద్దేవా చేశారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి జగన్ రాక్షసానందనం పొందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తునిలో యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

● రెండో రోజు దీక్ష చేపట్టిన శ్రేణులు



తుని: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో తుని పట్టణంలో టీడీపీ శ్రేణులు రెండో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తుని పట్టణంలోని పాలూరి వారి బంక్ ఎదురుగా ఉన్న స్థలంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యనమల కృష్ణుడు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ చారిత్రిక తప్పిదం చేశారని, ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని, వైసీపీ దుష్ట రాజకీయం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని కోటనందూరు మండల టీడీపీ ప్రెసిడెంట్ గాడి రాజుబాబు వ్యాఖ్యానించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్‌రెడ్డి ఈ విధమైన చర్యలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలను అణగదొక్కడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన

● బి.పి మండల్ విగ్రహ దిమ్మె కూల్చడంపై బీ.కే పార్థసారథి ఆగ్రహం



శ్రీ సత్యసాయి జిల్లా: జగన్‌రెడ్డి పాలనలో బీసీలు అడుగడుగునా అన్యాయానికి గురౌతున్నారని బీ.కే పార్థసారథి వ్యాఖ్యానించారు. గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డులో ఏర్పాటు చేయదలచిన బీసీ రిజర్వేషన్ల పితామహుడు బి.పి.మండల్ విగ్రహ దిమ్మెను మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా కూల్చివేసిన ఘటనను ఆయన ఖండించారు. పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, నల్ల జెండాలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ... తన జీవితం మొత్తం ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని, ఎటువంటి రాజకీయ ఫలితాలను ఆశించని గొప్ప వ్యక్తి బి.పి మండల్ అని అలాంటి మహనీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయకుండా అధికారులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. విగ్రహ ఏర్పాటులో రాజకీయాలు చేయడం తగదని, బి.పి.మండల్ విగ్రహ ఏర్పాటుపై కక్ష సాధింపుకు పాల్పడటం సిగ్గుచేటున్నారు. తక్షణమే మండల్ విగ్రహదిమ్మెను పునరుద్ధరించి, విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిటీ నాయకులు, బీసీ సాధికార కమిటీ నాయకులు మరియు శ్రీ సత్యసాయి జిల్లా పార్లమెంట్ బిసి కమిటీ నాయకులు, నియోజకవర్గం బిసి నాయకులు, మండల, గ్రామ బీసీ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం కుట్రపూరితం



ఉదయగిరి: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ నియోజకవర్గంలోని దత్తులూరు మండల టీడీపీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు దుత్తలూరు మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం ఆధ్వర్యంలో పలువురు దీక్షలో కూర్చున్నారు. చేపట్టారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించారని మండిపడ్డారు. ఎన్టీఆర్ పేరు వర్సిటీకి తిరిగి కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీంద్రబాబు,కొత్తపేట ఎంపీటీసీ దయానందం, మాజీ జడ్పీటీసీలు మల్లికార్జున, సుబ్బారాయుడు, మాజీ మండల కన్వీనర్ హనుమంతునాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాకర్ల మధు, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధులు చల్ల ప్రసాద్, బంక శ్రీనివాస్ రెడ్డి, మండల ఐటీడీపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అనంతయ్య, హరికృష్ణ, తెడ్డుపాడు కిష్టయ్య, నందిపాడు ఉపసర్పంచ్ కుంకు నారాయణ, మధు, మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది : అమర్‌నాథ్‌రెడ్డి

● పలమనేరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



పలమనేరు: అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క మెడికల్ కాలేజీని కూడా నిర్మించలేని వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్సార్ పేరు ఎలా పెడుతుందని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం చిత్తూరు జిల్లా పలమనేరులో టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం నాయకులతో కలిసి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ... ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చడం ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతున్నదని, పోలీసులను అడ్డంపెట్టుకుని విపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకే మూడు రాజధానుల డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఐదు కోట్ల జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మూడు రాజధానులుంటే 20 కోట్లకుపైగా జనాభా వున్న ఉత్తరప్రదేశ్‌కు ఎన్ని రాజధానులు ఉండాలని ప్రశ్నించారు. రాష్ట్రానికి మూడు మెడికల్ కాలేజీల మాత్రమే మంజూరయ్యాయని, అంతకంటే ఎక్కువ మంజూరైనట్టు నిరూపణ చేస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని, లేకుంటే మీరు రాజకీయ సన్యాసం చేస్తారా? అని జగన్‌రెడ్డికి అమర్‌నాథ్‌రెడ్డి సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పుపై మాడుగులలో నిరాహార దీక్ష



మాడుగుల: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ శుక్రవారం మాడుగుల నియోజకవర్గం మాడుగుల బస్టాండ్ ఆవరణలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు తొలగింపు కుట్రపూరితమన్నారు. మాడుగుల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేముడు ఆధ్వర్యంలో మాడుగుల నియోజవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ కుమార్ అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, అనకాపల్లి పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు గొల్లవెల్లి శ్రీరామ్మూర్తి, మాజీ ఎంపీపీ కొట్నాన త్రినాథ్, అనకాపల్లి పార్లమెంట్ టీఎన్‌టీయూసీ సెక్రెటరీ కాళ్ళ నర్సింగరావు, మాడుగుల మండలం తెలుగు యువత అధ్యక్షుడు వడ్డీ రాజ్ కుమార్, అప్పన రమణ, మాడుగుల నియోజవర్గం బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెల్లీ సూర్యప్రకాశరావు, చింతలపాటి రాజు, మజ్జి బాబ్జి, గాదిరాయి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అప్పారావు, శనివాడ శ్రీను, కొల్లి రమణ, బాలిబోయిన శ్రీను, ముకుందపురం సన్ని, మాడుగుల నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోన నాగేశ్వరరావు, గండ్ మణికంఠ, రామ్ లక్ష్మణ్, వీరవల్లి సత్యనారాయణ, గండి లోహిత, శనివాడ శ్రీను, తనకాల శివ, మాలి బాబు, కొల్లు రమణ, ఎస్ కొండబాబు, చంటి,వలసయ్య, ప్రకాష్,జంపెన రాజు, మాడుగుల నియోజవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు వంతల అప్పారావు, అర్జున, మరియు తదితర నాయకులు, యువత దీక్షలో పాల్గొన్నారు.

# గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



శ్రీకాకుళం: వైద్య విశ్వవైద్యలయం పేరును కుట్రపూరితంగా మార్చడాన్ని నిరసిస్తూ శ్రీకాకుళం నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ యూనివర్సిటీకి పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మాధారపు వెంకటేష్, రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి సింతు సుధాకర్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కొరడా హరగోపాల్, రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ మాజీ కౌన్సిలర్ పాండ్రంగి శంకర్, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోర్ని నాగార్జున ప్రతాప్, జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణ మూర్తి, మీడియా కోఆర్డినేటర్ జామి భీమశంకర్, కోశాధికారి ఇప్పలి తిరుమల, ఉపాధ్యక్షులు తోణంగి వెంకన్న యాదవ్, మాజీ కౌన్సిలర్‌లు గంగు నాగేశ్వరావు, విశ్వబ్రాహ్మణ సాధికారిత డైరెక్టర్ పట్నాల పార్వతీశం, జిల్లా ఎన్టీఆర్ అసోసియేషన్ అధ్యక్షులు బరాటం ఉదయ శంకర్ గుప్తా, జిల్లా టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి కోల శ్రీనివాస్, జిల్లా ఐటీడీపీ కోఆర్డినేటర్ ప్రధాన విజయం, నగర తెలుగు యువత అధ్యక్షుడు వాలు కిరణ్, ప్రధాన కార్యదర్శి తాలూరు నవీన్, ఉపాధ్యాక్షులు ముగిధనరాజు, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రోణింకి కళ్యాణ్, కార్యదర్శి సిరిపురం హరి, డివిజన్ ఇన్‌చార్జిలు సురకాశి వెంకట్రావు, ఉంగటి రమణ, కేశవ రాంబాబు, కొవ్వాడ సుశీల, విభూది సూరిబాబు, మైలపల్లిరాజు, రాజారావు, కరగన రాము యాదవ్, బుర్ర ప్రసాద్, జిల్లా టీఎన్‌టీయూసీ మీడియా కోఆర్డినేటర్ మెండ గిరీశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ జలగడుగుల జగన్, టీడీపీ నాయకులు, బర్రిమధు, షాన్, షఫీ, యూత్ బుక్క యుగధర్, దుర్గా, మామిడి సూర్య ప్రసాద్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.పి మండల్ విగ్రహ దిమ్మె కూల్చడం దుర్మార్గం



డోన్: బి.పి మండల్ విగ్రహ దిమ్మె కూల్చడం దుర్మార్గమని, డోన్ మండల టీడీపీ అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసలు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జునలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పితామహుడు బి.పి.మండల్ విగ్రహ దిమ్మెను మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా, నిరంకుశంగా కూల్చివేశారని జగన్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యను నిరశిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టీడీపీ యువనాయకులు ధర్మవరం గౌతంరెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, డోన్ మండలం టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కున్నూరు సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, డోన్ మండలం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ ముంగమూరు గోపాల్, వలసల సుధాకర్, డోన్ పట్టణ తెలుగు యువత కమిటీ ప్రదానకార్యదర్శి కేబుల్ కిరణ్, లక్ష్మింపల్లె జనార్ధన్, తెలుగు యువత కమిటీ సభ్యులు బబ్లూ యాదవ్, ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు వలసల రవి, రసూల్, తిమ్మాపురం సుధాకర్, టైలర్ ఖాజా, తెలుగు యువత కమిటీ సభ్యులు అనుంపల్లె రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బి.పి మండల్ విగ్రహ దిమ్మె కూల్చడం దుర్మార్గం

విజయవాడ: బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్, ప్రముఖ బీసీ జాతీయ నేత బి.పి.మండల్ విగ్రహ దిమ్మెను మున్సిపల్ అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ విజయవాడలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా బీసీ అధ్యక్షుడు కాకు మల్లికార్జునయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నల్లజెండాలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ఆద్యుడు బీ.పీ. మండల్ విగ్రహం ఏర్పాటుకు నిర్మించిన దిమ్మెను అధికారులు కూల్చివేడం దుర్మార్గమన్నారు. ఒక బీసీ జాతీయ నేతకు ఈ ప్రభుత్వమిచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఉదయం శంకుస్థాపనలో పాల్గొని రాత్రి దిమ్మ ధ్వంసం జరిగినా నోరెత్తని వైసీపీ బీసీ నేతలు, మీ పార్టీ బీసీల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఏపాటిదో స్పష్టమవుతోందన్నారు. వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ... బీసీ జాతీయ నేత బి.పి. మండల్ ప్రతిష్ట దెబ్బతినేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమని, విగ్రహ దిమ్మె కూల్చివేయడం దుర్మార్గమన్నారు. అనాదు బీసీ కమిషన్ ఛైర్మన్‌గా దేశవ్యాప్తంగా పర్యటించి 40 అంశాలతో ఒక నివేదికను కేంద్రానికి ఇస్తే, వి.పి.సింగ్ హయాంలో నివేదికలో ప్రధాన అంశమైన బీసీలకు 27 శాతం రిజర్వేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. బీసీల రిజర్వేషన్‌కు ఆద్యుడు బి.పి.మండల్‌ని గుర్తుచేశారు. ఈ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను వైసీపీ నాయకుల చేత గ్రామ గ్రామాన ఇష్టమొచ్చినట్లు ఏర్పాటు చేశారని వీటిలో ఎన్ని విగ్రహాలకు అనుమతి తీసుకున్నారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు, తన తండ్రి విగ్రహానికి ఒక నిబంధన, బీసీ జాతీయ నేతల విగ్రహాలకు ఒక నిబంధన పాటిస్తారా? వెంటనే బి.పి. మండల్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వల్లూరి మధుసూధనరావు, శాంతి శివరాం ప్రసాద్, మాదు శోభన్, ఉప్పిడి రాము, పరిశపోగు రాజేష్, పామర్తి కిషోర్, కొక్కెర తిరుపతిరావు, లుక్కా అరుణ్‌బాబు, గొల్లపూడి నాగేశ్వరరావు, యల్లబాబు, వీరంకి కుటుంబరావు, అంకెం దుర్గా అమల్ కుమార్, బొల్లా ఉమామహేశ్వరరావు, ఆవులమంద మారుతి, బాబి, మరియు తదితరులు పాల్గొన్నారు.



## పెదకూరపాడులో టీడీపీ శ్రేణుల నిరసన ర్యాలీ

● వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్



పెదకూరపాడు: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ పల్నాడు జిల్లా పెదకూరపాడులో టీడీపీ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఎన్టీఆర్ పేరు వర్సిటీకి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం కక్షపూరితంగా ఎన్టీఆర్ ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తుందన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామన్నారు. ఎన్ని కుట్రలు చేసినా తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ తొలగించలేరని శ్రీధర్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వెన్న సాంబశివరెడ్డి, నూర్జహన్,టీడీపీ నేతలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని రైతులకు బూరుగుపల్లి సంఘీభావం

● ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకే మూడు రాజధానుల అంశం



నిడదవోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఆర్డీఏ రద్దు, మూడు రాజధానులు నిర్మాణానికి ఏపీ సీఎం జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకైక రాజధానిగా అమరావతి మాత్రమే కొనసాగించాలన్న నినాదంతో అమరావతి - అరసవల్లి పేరుతో రైతులు చేపట్టిన మహా పాదయాత్రకు నిడదవోలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు సంఘీభావం తెలిపారు అనంతరం రైతులతో కలిసి నడిచారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకే జగన్‌రెడ్డి మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని, ఇటువంటి చర్యలు ప్రభుత్వం మానుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే ఇందుకు సమాధనం చెబుతారని శేషారావు వ్యాఖ్యానించారు.

## ఎన్టీఆర్ పేరు యధాతథంగా కొనసాగించాలి

● మచిలీపట్నంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



మచిలీపట్నం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు ఐదోవ రోజు రిలే నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర సంఘీభావం తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క మెడికల్ కాలేజీని కూడా నిర్మించలేని వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్సార్ పేరు ఎలా పెడుతుందని కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చడం ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతున్నదని, పోలీసులను అడ్డంపెట్టుకుని విపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకే మూడు రాజధానుల డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఐదు కోట్ల జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మూడు రాజధానులుంటే 20 కోట్లకుపైగా జనాభా వున్న ఉత్తరప్రదేశ్‌కు ఎన్ని రాజధానులు ఉండాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

● రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



రామచంద్రపురం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు మూడో రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. శుక్రవారం నియోజకవర్గం కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షకు పలువురు టీడీపీ నేతలు మద్దతు పలికారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే పేరు కొసాగిస్తూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని రెడ్డి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంకే సాంబశివరావు, చింతపల్లి వీరభద్రరావు,కొమరిన బాబి, యిప్పెర్ల రామచంద్రరావు, వి.స్వామితేజ, రాయుడు శంకరయ్య, గుబ్బల ముసలయ్య, బొమ్మ రాంబాబు, మోకన శ్యామలకుమారి, మోకన వీర్రాజు, బొమ్మ బాలకృష్ణ, కోనాల అనంతలక్ష్మి, మేడిశెట్టి వెంకటరమణ, బిక్కిన శివజానకిరామయ్య, అయ్యల జానకిరామయ్య, సూదంశెట్టి గంగాధర్, రాయుడు శంకరుడు, వనుం చంటిబాబు, బి.రాజు, పి.కిరణ్, సరిదే రాశి, కడియాల రాఘవన్, గరికిపాటి సూర్యనారాయణ మూర్తి, మేడిశెట్టి సూర్యనారాయణ, సలాది రమేష్, వెంటూరి వీర్రాఘవులు చౌదరి, కొసనా శ్రీనివాసరావు, ఈదల దొరబాబు, జాస్తి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువాడి గుండెల్లో చెరగని ముద్ర ఎన్టీఆర్

● అనకాపల్లిలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి: తెలుగువాడి గుండెల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారని, అటువంటి మహనీయుడు స్థాపించిన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ శుక్రవారం అనకాపల్లి మండలం, తుమ్మపాల మేజర్ పంచాయతీలో టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రికెట్ ఎటువంటి సంబంధం లేని రాజశేఖర్‌రెడ్డి పేరును విశాఖ క్రికెట్ స్టేడియానికి ఎందుకు పెట్టారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆనాడు ఎన్టీఆర్ విజయవాడ కేంద్రంగా హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారని, కాబట్టే ఆయన గుర్తుగా చంద్రబాబు యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారని అన్నారు. చరిత్ర మర్చిపోయి వైసీపీ మంత్రులు మాట్లాడుతున్నారని, మంత్రి గుడివాడ అమర్నాథ్ ఒక యానిమేషన్ స్టార్‌గా మరిపోయాడన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానిస్తున్నారని, అసలు రాష్ట్రానికి మూడు మెడికల్ కాలేజీల మాత్రమే మంజూరయ్యాయని, అంతకంటే ఎక్కువ మంజూరైనట్టు నిరూపణ చేస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని, లేకుంటే మీరు రాజకీయ సన్యాసం చేస్తారా? అని మంత్రి అమర్నాధ్‌కు గోవింద సత్యనారాయణ సవాల్ విసిరారు. అమర్నాథ్ కు ఎన్నిసార్లు సవాళ్లు విసిరితున్నా చర్చకు రాడానికి భయమెందుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్‌రెడ్డి

● వర్సిటీ పేరు మార్పుపై అనకాపల్లిలో బుద్ధ నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



అనకాపల్లి: ఎంతో ప్రతిష్ఠాత్మకమైన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి వైఎస్సార్ అని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లిలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి సంఘీభావం తెలిపిన మీడియాతో మాట్లాడుతూ... ప్రపంచంలోనే ఎన్టీఆర్‌కు ఎంతో మంచిపేరు వుందని, అలాంటిది తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి తన తండ్రి వైఎస్సార్ పేరు పెట్టడం సిగ్గుచేటన్నారు. నూతన విశ్వవిద్యాలయాలను స్థాపించడం చేతకాక వున్నవాటికి పేరు మార్పు చేయడం శోచనీయమని ఎద్దేవా చేశారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి జగన్ రాక్షసానందనం పొందుతున్నారని విమర్శించారు. వెంటనే యూనివర్సిటీ పేరు మార్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ శాసనమండలి సభ్యులు పప్పల చలపతిరావు ఎలమంచిలి ఇన్‌ఛార్జ్ ప్రగడ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దరబోయిన ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



నూజివీడు: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ ముసునూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, తెలుగుయువత నాయకులు గద్దె రఘు, మెదరమెట్ల సురేంద్ర, లక్క పాము కాంతారావు, కాటేపల్లి ప్రసాద్‌రావు, దేవినేని ప్రసాద్, రాపర్ల ప్రతాప్, చిట్నేని శివరామకృష్ణ, వెంపాటి సత్యనారాయణ, కాటేపల్లి సత్యనారాయణ, రాపర్ల బాలకృష్ణ, పాకనాటి ఆంజనేయులు, గుడిపాటి సాంబయ్య, గూడపాటి అజయ్ కుమార్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్, పర్వతనేని సాయి, తుమ్మల ఆదినారాయణ, డోలా రాంబాబు, సుంకర వెంకట సుబ్రహ్మణ్యం, కొక్కిరపాటి శోభనాద్రి, మందలపు రాధాకృష్ణ, ఆలూరి సీతారామరాజు, నెరుసు సత్యనారాయణ, కంచర్ల వెంకటేశ్వరరావు, రాయల సూర్యనారాయణ, నందిగం దామోదర్‌రావు, కొండేటి ఉదయ్ కిరణ్, తోట శ్రీనివాసరావు, పాకనాటి ఆంజనేయులు, పాకనాటి సీతారాం, నక్క మోహన్, మందలపు నవీన్, బోగోలు సత్యనారాయణ, కొల్లి కృష్ణయ్య, మందలపు వెంకట కృష్ణారావు, భర్మ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అంటే పేరు కాదు... తెలుగు సంస్కృతికి చిహ్నం

● తిరువూరులో టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష... పాల్గొన్న శావల దేవదత్



తిరువూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ చారిత్రక తప్పిదం చేశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ వ్యాఖ్యానించారు. తిరువూరు బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 5వ రోజు రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు ఇంజమర్ల వాసు, తిరువూరు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కిలారు విజయ బిందు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బొద్దుకుళ్ళ ప్రేమరాజు, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి బూరుగు నారాయణ, ఎన్.టి.ఆర్ జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, టౌన్ ఎస్.సెల్. అధ్యక్షులు కామాల రామారావు, తిరువూరు మున్సిపల్ మాజీ చైర్మన్ మరకాల కృష్ణకుమారి, ముష్టికుంట్ల గ్రామ సర్పంచ్ గొల్లమందల కోటేశ్వరరావు, తెల్లదేవరపల్లి గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి, పార్లమెంట్ మహిళా కార్యదర్శి నాదెళ్ల నాగమణి, ఏ కొండూరు మండల ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, బొల్లెపోగు శ్యామ్ త్రివర్నాద్, మామిడి శరత్ మోదుగు వెంకటేశ్వరరావు, వేల్పుల మల్లికార్జునరావు, మేకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్చుతారా?

● దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం



మైలవరం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని కోరుతూ గుంటుపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్థానిక నేతలతో కలిసి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కిందన్నారు. హైదరాబాదులో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మాణం చేపట్టి ఎంతోమందికి వైద్య సేవలు అందించడంలో ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయం అమోఘమన్నారు. ఎన్టీఆర్ తీసుకువచ్చిన పేదల సంక్షేమ పథకాలు మండల వ్యవస్థలు అన్ని పార్టీలకు నేడు ఎజెండాగా మారాయి. పేద బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం ఎన్టీఆర్ వల్లే సాధ్యమైంది. మహిళలకు ఆస్తి హక్కు సమాన వాటా తీసుకువచ్చి ఘనత ఎన్టీఆర్ ది. ఎన్టీఆర్ పేరు యూనివర్సిటీకి కొనసాగించాల్సిందే. స్థానిక ఎమ్మెల్యే బడుద్దాయి... అమెరికాలో బిజెపి, టిడిపి వాళ్ళతో ఉంటాడు మైలవరం వచ్చి దేవినేని ఉమాను ఉరితీయాలి అంటాడు సన్నాసి దొంగలను తరిమి తరిమి కొట్టాలి... తప్పుడు వెధవలను మరోసారి వాళ్ళ మొహం చూసేందుకు ప్రజలు ఇష్టపడకూడదు. ఎక్కడో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వాడిని తీసుకువచ్చి ప్రజలు చేతులు కాల్చుకున్నారు. దేవినేని ఉమా చచ్చేంత వరకు మైలవరం నియోజకవర్గంలోనే ఉంటాడు. నిరసన దీక్షలకు ప్రజలలో వస్తున్న అనూహ్య స్పందన చూసి సన్నాసులు ఫేక్ పోస్టులు చేస్తున్నారు. తాడేపల్లి కొంపకు, భారతి సిమెంట్ లోటస్పాండ్ సాక్షికి ఎందుకు రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టుకోలేదు. లక్ష మంది వైద్యులుగా తయారు చేసిన ఎన్టీఆర్... ఎన్టీఆర్ యూనివర్సిటీని పేరు మారుస్తారా సన్నాసుల్లారా!! అని వ్యాఖ్యానించారు.

# ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

● కందుకూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



కందుకూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ కందుకూరులో టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేర్లు మార్చటం, రంగులు వేయడంతోనే అభివృద్ధా?



భీమవరం: భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం పట్టణం బి.వి.రాజు పార్క్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహంవద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో మూడవరోజు భీమవరం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రేవు వెంకన్న ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు రాష్ట్ర గవర్నర్‌కి వ్రాసిన పోస్ట్ కార్డులను ప్రదర్శిస్తూ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లాపార్టీ అధ్యక్షురాలు నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మడమ తిప్పను మాట తప్పను అని అధికారంలోకి వచ్చిన

● తోట సీతారామలక్ష్మి మండిపాటు

జగన్... ప్రజావేదికని కూల్చడం, చంద్రబాబు ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలకు రంగులు మార్చడమే కాకుండా విశ్వవిద్యాలయాల పేర్లు కూడా మారుస్తూ దుర్మార్గపు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ దీక్షా శిబిరం వద్ద స్థానిక ప్రజల నుండి సంతకాల సేకరణ ద్వారా 2వేల పోస్ట్ కార్డులను రాష్ట్ర గవర్నర్‌కి పంపిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పథకాలకు పేర్లు మార్చుకుని నీచస్థితికి దిగజారిన ముఖ్యమంత్రి జగన్ తెలుగు వారి ఆత్మ గౌరవానికి భంగం కలిగేలా ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ పేరు మార్చడం వైసిపి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా రిలే నిరాహారదీక్షలు నిర్వహించిన టిడిపి నాయకులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి

● నియోజకవర్గ ముఖ్య నేతలకు శంకర్ యాదవ్ సూచన



తంబళ్లపల్లె: వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్‌టీఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గంటా నరహరి, నియోజవర్గ పరిశీలకులు గురువారెడ్డి, జోన్-4 ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, ఆర్‌టీఎస్ ట్రైనర్ జె.డి మౌనిక మరియు నియోజవర్గ ఆరు మండల అధ్యక్షులు, క్లస్టర్‌లు, బూత్ ఏజెంట్స్, బూత్ కన్వీనర్‌లు, యూనిట్స్ మరియు గ్రామ, మండల, నియోజవర్గ, పార్లమెంట్, స్టేట్‌కి సంబంధించిన ఇతర అనుబంధ కమిటీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో బాదుడే బాదుడు కార్యక్రమం, ఓటరు సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఓటరు వెరిఫికేషన్ ప్రతి కార్యకర్తకి అవగాహన వచ్చేలా వివరించి చెప్పారు. ఈ జగన్ రెడ్డి అరాచక పాలన, నియోజవర్గంలో ఇసుక మాఫియా, అలాగే మల్లయ్య కొండపై భూ కబ్జాలు పైన అధికార పార్టీ నేతలు తీరును ఎండగట్టారు.

# జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



వెంకటగిరి: జగన్‌రెడ్డి అరాచక పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసీపీ పాలనను చరమగీతం పాడాలంటే ప్రజలు స్వచ్ఛందంగా మందుకు రావాలని, ప్రభుత్వ వ్యతిరేక ఓటను పార్టీ గెలుపుకు మలుచుకోవాలని టీడీపీ నేతలు శ్రేణులకు సూచించారు. శుక్రవారం వెంకటగిరి మండల సమీక్షా సమావేశంలో భాగంగా రెండోవ రోజు పలు

● వెంకటగిరిలో కురుగొండ్ల ఆధ్వర్యంలో పార్టీ సమీక్షా సమావేశం

పంచాయతీలకు చెందిన నేతలతో వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. 2024లో పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి మన వంతు కృషి చేయాలన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి అనే విషయాన్ని ప్రజలు తెలియజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు పరసా వెంకటరత్నం, మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుని సూరి, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబు, పార్లమెంట్ కార్యదర్శి మగ్గం వెంకటాచలం, పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లాపూరి సుధాకర్, పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సీవీ చలపతి, వెంకటగిరి మండల సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను అవమానిస్తారా?

● నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో నిరసన



ప్రకాశం జిల్లా: గుంటూరు అమరావతి రోడ్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేయదలచిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి, జాతీయ బీసీ మండల్ మాజీ అధ్యక్షుడు బిందేశ్వరి ప్రసాద్ (బీపీ మండల్) విగ్రహ ప్రతిష్ఠ దిమ్మెను గుంటూరు కార్పొరేషన్ అధికారులు కూల్చడం దేశ వ్యాప్తంగా ఉన్న బీసీలను అవమానించడమే అని తెలుగు దేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ధ్వజమెత్తారు. బడుగు బలహీన వర్గాల అణచివేతే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ దుర్మార్గపు చర్యను ప్రతి బీసీ నేత ఖండించాలని నూకసాని పిలుపునిచ్చారు. 48 గంటల్లో జరిగిన ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బిపి మండల్ విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేయాలని, లేని పక్షంలో రాష్ట్రంలోని బీసీలు తిరగబడితే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నూకసాని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రమణ యాదవ్, ప్రకాశం జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు నందికనుమ బ్రహ్మయ్య, ఓబీసీ కేంద్రకమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వీరు యాదవ్, బీసీ నాయకులు అంజి మాస్టారు, మద్దుల నాగరాజు యాదవ్, గోపి, గట్టిబోయిన సుబ్బారావు తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పు కక్షపూరితం : కందుల నారాయణరెడ్డి



మార్కాపురం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును ఈ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా తొలగించి వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మారుస్తూ తీసుకున్న నిర్ణయంపై నిరసన తెలియజేస్తూ చేస్తూ మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తొలగించి వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా నామకరణం అత్యంత నీచమైన చర్య అని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరును తొలగించ లేదని గుర్తు చేశారు. ఎన్నికల ముందు మద్యనిషేధం అంటూ ఊదరగొట్టి ఈ రోజున మద్యపాన విక్రయాలతోనే ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డీవో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలి

● జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం



కాకినాడ: స్థానిక గోకవరం రోడ్డులోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని పోస్ట్ కార్డు ఉద్యమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్థానిక పోస్ట్ బాక్స్‌లో పోస్ట్ కార్డులు వేసి వేలాదిగా ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి పంపించడం జరిగింది. సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించిన మహనీయుడు ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇటు రాజకీయంగాను అటు సామాజికంగానూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఎన్టీఆర్‌కి స్మృతి చిహ్నంగా ఈ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు నామకరణం చేయడం జరిగింది. ఇటీవల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్టీఆర్ పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టి జీవో ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో ప్రపంచంలో ఉన్న యావత్ తెలుగువాడు తీవ్రంగా ఖండించారని, ఈ విషయంలో ప్రధానమంత్రి రాష్ట్రపతి జోక్యం చేసుకుని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు నే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జంపనసీతారామచంద్ర వర్మ, కొత్తకొండ బాబు, దాసర్తి సీతారామయ్య, పీల మహేష్, నల్ల చిరంజీవి, చదరం చంటిబాబు, వీరం రెడ్డి రెడ్డి కాశి బాబు, నీలం శ్రీను, కాళ్ళ దొంగబాబు, అనుకూల శ్రీకాంత్, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, గుడాల రాంబాబు, పాటంశెట్టిలి మురళీకృష్ణ, బొద్దిరెడ్ల సుబ్బారావు, గండే కాశీ,పాఠం శెట్టి రవి, జంపనలి రవి, గోడే బాల, కర్నాకుల పెద్దలి కాపు, కుంచే తాతాజీ, పొనుగంటి బాబ్జి, సూరిశెట్టి శివ,బీ శెట్టి సూరిబాబు, కంద సత్యానందం, కంద అప్పన్న, మంచి కట్టి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, మురా సత్తిబాబు, ఇంటి తమ్మాజీ, పాఠం శెట్టి రమేష్, ఆళ్ల శివ బాబు, గొల్లపల్లి సూరిబాబు, అళ్ల శ్రీమన్నారాయణ, మధి రెడ్డి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చిన సిద్ధంగా ఉండాలి

● శ్రేణులకు నల్లా కిషోర్‌కుమార్ రెడ్డి సూచన



అన్నమయ్య జిల్లా: కలికిరి నగిరిపల్లిలో పీలేరు నియోజకవర్గ స్థాయిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీలేరు నియోజకవర్గం పరిధిలో క్షేత్ర స్థాయిలో క్లస్టర్, యూనిట్, భూత్ కన్వీనర్ కమిటీలు చాలా కీలకమని అన్నారు.రాబోయే ఎన్నికల్లో క్షేత్ర స్థాయిలో ఈ కమిటీలు చాలా అవసరమని, ఒక లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏ సమయంలో నైనా రావచ్చు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాలు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. పీలేరు, కలికిరి, కేవీ పల్లి మండలాల నుండి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుందని, టిప్పర్ల తో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని, త్వరలో ఇసుక అక్రమ రవాణాకు వేల మందితో అడ్డు కుంటానని హెచ్చరించారు. రాష్ట్రంలో వైకాపా అరాచకాలు రాజ్యం ఏలుతున్నారని,ఈ అరాచకాలకు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గంటా నరహరి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్, మౌనిక, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు శ్రీధర్ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు రవి ప్రకాష్ నాయుడు, మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# బీసీలపై కక్షసాధింపు ఎందుకు జగన్‌రెడ్డి

● పార్వతీపురంలో టీడీపీ శ్రేణుల నిరసన



పార్వతీపురం: గుంటూరు నగరంలోని అమరావతి రోడ్డులో ఏర్పాటు చేయదలచిన బీసీ రిజర్వేషన్ల పితామహుడు బి.పి మండల్ విగ్రహాదిమ్మను అధికారులు నిరంకుశంగా కూల్చివేయడాన్ని పార్వతీపురం నియోజకవర్గ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై జగన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, చివరకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి విగ్రహం పెట్టడం కూడా జగన్‌రెడ్డికి ఇష్టం లేకపోవడం బాధాకరమన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యను నిరసిస్తూ పార్వతీపురం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపూడి జగదీష్, నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, మాజీశాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.

# కిడ్నీ బాధితులను గాలికొదిలేసి జగన్‌రెడ్డి

● గద్దె రామ్మోహన్ ఆర్థికసాయం



విజయవాడ: కిడ్నీ వ్యాధితో ఇబ్బంది పడుతూ డైయాలసీస్ చేయించుకుంటున్న బాధితులకు గత ప్రభుత్వంలో వ్యాధిని గుర్తించిన మరసటి నెల నుంచే ప్రత్యేకంగా పెన్షన్లు ఇవ్వడం జరిగేదని, కాని జగన్ మోహన్ రెడ్డి కిడ్నీ బాధితులను గాలికొదిలేశారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ విమర్శించారు. శుక్రవారం ఉదయం కృష్ణలంకలోని 22వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో గద్దె రామమోహన్ పాల్గొన్నారు. అనంతరం కిడ్నీ వ్యాధితో ఇబ్బంది పడుతూ నడవలేకపోతున్న బి.రామకృష్ణకు డివిజన్ పార్టీ అధ్యక్షులు పలిశెట్టి అన్నారావు రూ.6 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వీల్‌చైర్‌ను గద్దె రామమోహన్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే గద్దె రామమోహన్ కూడా రామకృష్ణకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ బాధితులకు జగన్ ప్రభుత్వం రూ.10 వేలు పెన్షన్ ఇస్తుందంటూన్నారని, కాని కృష్ణలంకకు చెందిన బి. రామకృష్ణ సంవత్సర కాలం నుంచి పెన్షన్ ధరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటి వరకు పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. ఈ కార్యక్రమాల్లో పలిశెట్టి అన్నారావు, పెద్ది అన్నారావు, గొర్లగోవింద్, జానా దానేష్, గొరిపర్తి నామేశ్వరరావు, బాలబొమ్మ రంగారావు, గొర్ల గోవింద్, విజ్జి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదు

● నెల్లూరులో టీడీపీ నేతల బాదుడే బాదుడు



నెల్లూరు: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితులు లేవని టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నెల్లూరులోని 19వ డివిజన్‌లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నెల్లూరు సునీత మరియు నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శి నెల్లూరు శ్రీనివాసులునాయుడు గడపగడపకి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఇంటి పన్నులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యావసరాల ధరల పెంచిన విధానంపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్సీ సెల్ నియోజకవర్గం కార్యనిర్వాహక కార్యదర్శి దుంపల రాము, 28వ డివిజన్ నాయకులు వి.రమేష్ నాయుడు, దేవరాయపల్లి కిరణ్, పెంచలయ్య, కరుణాకర్, సీనియర్ టీడీపి నాయకులు ఎస్.కె కమ్రుద్దీన్, 18వ డివిజన్ టీడిపి అధ్యక్షులు నెల్లూరు మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మగౌరవంపై జగన్‌రెడ్డి దాడి

**అమరావతి:** బడుగు బలహీన వర్గాల అభ్యుదయ రథసారథి, బీసీల రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ విగ్రహం ఏర్పాటు ఉద్దేశించిన దిమ్మను గుంటూరు నగరపాలక సంస్థ సిబ్బంది కూల్చివేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారు చర్యకు నిరసనగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు నిరసన బాట పట్టారు. బీసీల ఆత్మగౌరవానికి జగన్‌రెడ్డి తూట్లు పొడుస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులో ప్రభుత్వ పెద్దల సంక్షమంలో నిర్మించిన తలపెట్టిన విగ్రహ దిమ్మెను అధికారులు కూల్చివేదయడం దారుణమన్నారు. బిపి మండల్ గొప్ప నాయకుడుని, ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసుకున్న విగ్రహ దిమ్మెను కూల్చేయడం జగన్‌రెడ్డి దుర్మార్గానికి పరాకాష్ట అని శ్రేణులు మండిపడ్డారు. బడుగు బలహీన వర్గాల ప్రజల


తిరుపతిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఆశలను కూల్చివేయడం ఎన్నటికీ సాధ్యం కాదనే విషయాన్ని జగన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. మైనార్టీలు, దళితులపై జరుగుతున్న అరాచకాలన్ని ఎండుగుడూ బడుగుల బాంధవుడిగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప వ్యక్తి బిపి మండల్ అని పేర్కొన్నారు. దేశంలో 52 శాతానికిపైగా బీసీల జనం ఉన్నప్పటికీ విద్య ఉద్యోగ అవకాశాల్లో సమానవాటగా ఇచ్చినప్పుడే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని ఎలుగెత్తి చాటిన వ్యక్తి బీపీ మండల్... శాస్త్రీయంగా న్యాయస్థానాల్లో బీసీ రిజర్వేషన్ల వీగిపోకుండా నివేదిక తయారు చేసి అందించిన మహనీయుడు. సమాజం పట్ల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన బీపీ మండల్ విగ్రహ దిమ్మెను కూల్చివేసి ఎస్సి, ఎస్టి ,మైనారిటీలను జగన్ రెడ్డి అవమానపరిచారు. జగన్‌రెడ్డి చేస్తున్న నీతిమాలిన బడుగు బలహీన వర్గాల వ్యతిరేక చర్యలను ఆయన అధికారానికి సమాధి కట్టబోతున్నారని బీసీలు తరఫున హెచ్చరిస్తున్నాము. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాటి నుంచి బీసీలపై దాడులు పెరిగిపోయాయని, వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# వర్సిటీ పేరు మార్పుపై రాష్ట్రవ్యాప్త రిలే నిరాహార దీక్ష


చీపురుపల్లిలో


గోకవరంలో


నెల్లిమర్లలో


నెల్లూరులో


పాడేరులో


పొదిలిలో


తాడేపల్లిలో


విజయవాడలో


వైజాగ్ సౌత్‌లో


నాడు
ఈజ్ ఆఫ్ డూయింగ్
బిజినెస్‌లో నంబర్ వన్
N Chandrababu Naidu @ncbn · 13h
Proud to inform that our efforts in improving the business scenario in AP have paid off as it has been declared the No. 1 State in Ease Of Doing Business for the second time in a row. Developmental reforms made in the past few years have made AP the most investor-friendly State.
Andhra Pradesh
Ranked No. 1
in
Ease of Doing Business
నేడు
గంజాయి పట్టుబడటంలో
నంబర్ వన్
Narcotics Control Bureau
ANNUAL REPORT, 2021
ANDHRA PRADESH